http://www.agnidharanews.com

అగ్నిధార

నిజాల నిప్పు కణిక

ఆదివారం 17 నవంబర్ 2024

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

అభివృద్ధి కోసం బీజేపీకి ఓటేయండి

- సమాజంలోని ప్రతీ వర్గానికి సాధికారత కల్పించడమే తమ లక్ష్యం
- అఘాడీ కూటమి కంటే తమది భిన్నమైన అభివృద్ధి పంథా
- 2.5 ఏళ్ల మహాయుతి ప్రభుత్వ హయంలో మహారాష్ట్ర ప్రజలకు మంచి పరిపాలన అందించారు
- ఎన్నికల్లో బీజేపీ కార్యకర్తల కృషిని ప్రశంసించిన ప్రధాని మోదీ
- మీ అవిశ్రాంతి ప్రయత్నాల వల్లే పార్టీ ఈ తీరుగా బలపడింది అంటూ అభినందనలు

అసలు మీ స్టాండ్ ఏంటి?

- మంత్రి పొన్నం ప్రభాకర్ సంచలన వ్యాఖ్యలు
- 'కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి సొంత అభిప్రాయం లేదు
- పక్క వారు చెప్పినట్టు నడుచుకుంటారు
- ఇప్పుడు కూడా కేసీఆర్ చెప్పినట్టు వ్యవహరిస్తున్నారు.
- రాష్ట్రానికి నిధులు మంజూరు చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం

వరంగల్

వికారాబాద్ కలెక్టర్ దాడి అంశం తెలంగాణ రాజకీయాల్లో కాక రేపుతోంది. అధికార కాంగ్రెస్– విపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య మాటల యుద్ధానికి దారితీసింది. కలెక్టర్‌పై దాడి, మూసి పునరావాసం అంశాలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేసిన కామెంట్స్ తేనె తుట్టేను కదిపినట్టయ్యింది. కేంద్రమంత్రి తీరును రాష్ట్ర మంత్రులు తప్పు పట్టారు. అసలు మీ స్టాండ్ ఏంటి.. కలెక్టర్‌పై దాడి చేయడాన్ని సమర్థిస్తున్నారా అని ప్రశ్నించారు. 'కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి సొంత అభిప్రాయం లేదు. పక్క వారు చెప్పినట్టు నడుచుకుంటారు. ఇప్పుడు కూడా కేసీఆర్ చెప్పినట్టు వ్యవహరిస్తున్నారు. కేసీఆర్ ఆదేశాలతో కిషన్ రెడ్డి మూసి అంశం గురించి మాట్లాడారు. కిషన్ రెడ్డి మీ నిద్ర వీడండి. మూసీ కాలువ వాసన చూసిన తర్వాత - మిగతా3లో

లగచర్ల దాడి ఘటనలో కొనసాగుతున్న అరెస్ట్‌ల పర్వం

వికారాబాద్

లగచర్ల దాడి ఘటనలో అరెస్ట్‌ల పర్వం కొనసాగుతోంది. ఇప్పటికే ఈ కేసులో అనేక మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు తాజాగా మరికొందరిని కూడా అరెస్ట్ చేశారు. ఆరుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. వారిని కొడంగల్ పోలీస్‌స్టేష్ నుంచి పరిగి పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చారు. వీరందరినీ సాయంత్రం వరకు రిమాండ్ చేసే అవకాశం ఉంది. అలాగే ఈ కేసులో మరికొందరి కోసం కూడా పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. కాగా.. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం పరిధిలోని దుద్యాల మండలం, లగచర్ల గ్రామంలో ఫార్మా ఇండస్ట్రియల్ కారిడార్ (క్లస్టర్) ఏర్పాటుకు భూసేకరణలో భాగంగా ఈనెల 11న ప్రజాభిప్రాయం తెలుసుకునేందుకు వచ్చిన జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, అదనపు కలెక్టర్ - మిగతా3లో

రెండోసారి కులగణన?

- అప్పట్లో కోట్లు ఖర్చు పెట్టి నిర్వహణ
- కర్ణాటక, బిహార్ వంటి రాష్ట్రాలు ఒకసారి కులం లెక్కలు తీయడానికే ఎన్నో ఇబ్బందులు
- తెలంగాణలో రెండుసార్లు కులగణన ఎందుకు చేస్తున్నారు?
- అసలు మొదటి విడతలో కేసీఆర్ చేసిన సమగ్ర కుటుంబ సర్వే సమాచారం ఏమైంది?
- సమగ్ర కుటుంబ సర్వే కోసం దేశ విదేశాల్లో స్థిరపడ్డ తెలంగాణ వారంతా పల్లెలకు వచ్చారు
- పెట్రోలు బంకులు వంటి నిత్యావసర వ్యాపారాలు కూడా మూసేశారు.

హైదరాబాద్

తెలంగాణ ఏర్పడ్డాక రెండోసారి కుల గణన చేస్తున్నారు. కర్ణాటక, బిహార్ వంటి రాష్ట్రాలు ఒకసారి కులం లెక్కలు తీయడానికే ఎన్నో ఇబ్బందులు పడితే, తెలంగాణలో రెండుసార్లు కులగణన ఎందుకు చేస్తున్నారు? అసలు మొదటి విడతలో కేసీఆర్ చేసిన సమగ్ర కుటుంబ సర్వే సమాచారం ఏమైంది? అంత హడావుడి చేసి చేపట్టిన ఆ సర్వే ఫలితాలు ఎందుకు బహిర్గతం చేయడం లేదు? 2014 ఆగస్టు 19న తెలంగాణలో ఒక సందడి వాతావరణం ఏర్పడింది. ఆరోజు తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే కోసం దేశ విదేశాల్లో స్థిరపడ్డ తెలంగాణ వారంతా పల్లెలకు వచ్చారు. పెట్రోలు బంకులు వంటి నిత్యావసర వ్యాపారాలు కూడా మూసేశారు. ప్రభుత్వ, - మిగతా3లో

బీఆర్ఎస్‌కు నూకలు చెల్లాయి

- మహేష్ కుమార్ గౌడ్ ధ్వజం
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మూసీ నిద్ర ప్రజల అటెన్షన్ డైవర్ట్ చేయడానికే
- బీజేపీ నేతల మూసీ నిద్ర వల్ల ఒరిగేది ఏమీ ఉండదు
- మూసీ ప్రక్షాళన చేసి తీరుతామని స్పష్టం
- కాంగ్రెస్ ఏడాది పాలనపై విజయోత్సవాలు జరుపుతున్నాం



హైదరాబాద్

బీఆర్ఎస్‌కు నూకలు చెల్లాయని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అందుకే ఆపార్టీ నేతలు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పదేళ్ల అభివృద్ధి, తాము ఏడాదిలో చేసిన అభివృద్ధిపై తాము చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. ఇవాళ(శనివారం) గాంధీభవన్‌లో మహేష్ కుమార్ గౌడ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మూసీ నిద్ర ప్రజల అటెన్షన్ డైవర్ట్ చేయడానికేనని విమర్శించారు. బీజేపీ నేతల మూసీ నిద్ర వల్ల ఒరిగేది ఏమీ ఉండదని అన్నారు. మూసీ ప్రక్షాళన చేసి తీరుతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఏడాది పాలనపై విజయోత్సవాలు జరుపుతున్నామని చెప్పారు. మహిళలకు, అన్నివర్గాల ప్రజలకు ఏం చేశామో వరంగల్ విజయోత్సవ సభలో వెల్లడిస్తామని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. మాజీ మంత్రి కేటీఆర్‌పై - మిగతా3లో

40 నిమిషాల్లోనే ఢిల్లీ టు శాన్‌ఫ్రాన్సిస్కో

- స్పేస్ఎక్స్ స్టార్‌షిప్‌తో ప్రయాణించే అవకాశం
- సాధ్యం చేసే ప్రయత్నాల్లో మస్క్
- గంటకు 27 వేల కిలోమీటర్ల వేగం..
- ప్రయాణ సమయాన్ని తగ్గించేందుకు స్టార్‌షిప్‌ను వినియోగించాలని మస్క్ వ్యూహాలు

ఇదేమన్నా స్కామా?

- నా క్లాస్ లో 99 శాతం మంది ఇండియన్లే
- అమెరికన్ స్టూడెంట్ ప్రశ్న
- ఇంతమంది అమెరికాలో చదివేందుకు ఎందుకు వస్తున్నారంటూ ప్రశ్న
- ఓ లోకల్ యూనివర్సిటీలో దాదాపుగా విద్యార్థులంతా విదేశీయులేనని వెల్లడి
- సోషల్ మీడియా ప్లాట్ ఫాం రెడ్డిట్‌లో అమెరికన్ల చర్చ

మూసీ మే లూటో.. ఢిల్లీ మే బాటో..

- రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ ధ్వజం
- రేవంత్ రెడ్డి పదవి తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటింది
- ఢిల్లీ వాళ్లకు కోపం వస్తే పదవి ఎప్పుడు ఊడుతుందో తెలియదు.
- కేసీఆర్ అంటే ఒక వ్యక్తి కాదు.. బీఆర్ఎస్ అంటే ఒక సామాన్య శక్తి కాదు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్

మూసీ మే లూటో ఢిల్లీ మే బాటో అనే విధంగా ఉన్నది కాంగ్రెస్ నేతల తీరు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. రేవంత్ రెడ్డి సీఎం కుర్చీ ఉండాలంటే ఢిల్లీకి మూటలు పంపాలి.. అందుకే మూసీలో డబ్బులు లూటీ చేసి, బ్యాగులు ఢిల్లీకి పంపుతున్నాడని కేటీఆర్ విమర్శించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. రేవంత్ రెడ్డి పదవి - మిగతా3లో

యూపీలో ఘోర రోడ్డు ప్రమాదం..

- అప్పుడే పెళ్లి చేసుకుని వస్తున్న జంట సహా ఏడుగురి మృతి
- ఉత్తరప్రదేశ్‌లోని బిజ్నోర్‌లో ఘటన
- నిన్న సాయంత్రం ఝూర?ండ్‌లో వివాహం
- అనంతరం ఉత్తరప్రదేశ్‌లోని వరుడి ఇంటికి వాహనంలో పయనం
- పొగమంచు కారణంగా ముందు వెళ్తున్న వాహనం కనిపించకపోవడమే ప్రమాదానికి కారణం
- సీఎం యోగి ఆదిత్యనాథ్ సంతాపం

175 సీట్లు గెలుస్తాం

ముంబై: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార 'మహాయుతి' కూటమి గెలుపు తథ్యమని, మూడు పార్టీలు కనీస ఉమ్మడి కార్యక్రమంతో రాష్ట్రాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తాయని ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ చెప్పారు. నవంబర్ 20న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో తమ కూటమి 175 సీట్లు గెలుచుకుంటుందని శనివారంనాడిక్కడ ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో తెలిపారు. బారామతి నియోజకవర్గం నుంచి తాను కనీసం లక్ష ఓట్ల అధిక్యంతో గెలుస్తానని ఎన్‌సీపీ చీఫ్ ధీమా వ్యక్తం చేశారు.

ఏ ఒక్కరికీ సంపూర్ణ మెజారిటీ సాధ్యం కాదు

ఉత్తరాది రాజకీయాలు, దక్షిణాది రాజకీయాలు భిన్నంగా ఉంటాయని, మహారాష్ట్ర ఎన్నికలు పూర్తిగా భిన్నమైనవని అజిత్ చెప్పారు. 1985 నుంచి మహారాష్ట్రలో ఓ ఒక్క పార్టీ సంపూర్ణ మెజారిటీ సాధించలేదని, ఈసారి కూడా ఇదే పరిస్థితి ఉంటుందని అన్నారు. మహారాష్ట్రలో ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే ఎవరో ఒకరి సహాయం తీసుకోక

తప్పదని అన్నారు. నవాబ్ మాలిక్‌కు టిక్కెట్‌పై అడిగినప్పుడు, అది తన ఒక్కడి నిర్ణయం కాదని, కూటమి కలిసికట్టుగా టిక్కెట్లు ఇచ్చిందని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల్లో 400 ప్లస్ సీట్లపై ఇచ్చిన నినాదంపై 'మహా వికాస్ అఘాడి' తప్పుడు ప్రచారం చేసిందని, ఇదే జరిగితే రాజ్యాంగాన్ని మార్చేస్తారని, రిజర్వేషన్లు ఆపేస్తారని, దేశాన్ని హిందూ దేశంగా ప్రకటిస్తారని తప్పుడు ప్రచారాన్ని వ్యాప్తి చేసిందని తప్పుపట్టారు. ఇలాంటివేవీ ఈ దేశంలో జరిగే ప్రసక్తే లేదన్నారు.

నేను ద్రోహిని కాను..

పవార్ కుటుంబంలో చిచ్చుపై మాట్లాడుతూ, ప్రభుత్వంలోకి వెళ్తామని ఎన్నోసార్లు శరద్ పవార్‌తో తమ ఎమ్మెల్యేలు చెప్పారని, ఆ సమయంలో ఆయన తన రిటైర్‌మెంట్‌ను ప్రకటించి మళ్లీ వెనక్కి తీసుకున్నారని చెప్పారు. శరద్ పవార్ మనసులో ఏముందో ఎవరూ చెప్పలేరని, చివరకు సుప్రియా సూలే కూడా చెప్పలేరని అన్నారు. తాను పంచకుడినికాదని, తాను పార్టీలోనే ఉన్నానని, పార్టీ గుర్తు కూడా తనతోనే ఉందని, అసెంబ్లీ స్పీకర్ తమకు గుర్తు కేటాయించారని, ప్రస్తుతం ఇది సుప్రీంకోర్టు ముందు ఉందని అజిత్ పవార్ వివరణ ఇచ్చారు.

అభివృద్ధి కోసం బీజేపీకి ఓటేయండి

ముంబై : మహారాష్ట్రలో మరోసారి మహాయుతి ప్రభుత్వం రావాలని ఇక్కడి ప్రజలు కోరుకుంటున్నారని ప్రధాని మోదీ అన్నారు. తమ కూటమి ప్రభుత్వ పనితీరుపై ఇక్కడి ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. సమాజంలోని ప్రతీ వర్గానికి సాధికారత కల్పించడమే తమ లక్ష్యమన్న ప్రధాని మోదీ.. అఘాడీ కూటమి కంటే తమది భిన్నమైన అభివృద్ధి పంథా అని ప్రకటించారు.మేరా బూత్ సబ్సే మజ్ బూత్ కార్యక్రమంలో భాగంగా.. మహారాష్ట్రకు చెందిన బీజేపీ కార్యకర్తలతో సమావేశమైన మోదీ.. మరోసారి మహారాష్ట్రలో బీజేపీ కూటమి విజయం సాధిస్తుందంటూ భరోసా కల్పించారు. 2.5 ఏళ్ల మహాయుతి ప్రభుత్వ హయంలో మహారాష్ట్ర ప్రజలకు మంచి పరిపాలన అందించారని ప్రశంసించిన మోదీ.. ప్రజలు సైతం అత్యంత సంతృప్తిగా ఉన్నారన్నారు. అందుకే..రానున్న ఐదేళ్లు మనమే ఉండాలని ఇక్కడి ప్రజలు కోరుకుంటున్నారంటూ ప్రకటించారు.ఎన్నికల్లో బీజేపీ కార్యకర్తల కృషిని ప్రశంసించిన ప్రధాని మోదీ.. మీ

అవిశ్రాంతి ప్రయత్నాల వల్లే పార్టీ ఈ తీరుగా బలపడింది అంటూ అభినందనలు తెలిపారు. నెలల తరబడి పార్టీ కోసం కార్యకర్తల పడిన కష్టాలకు ప్రతిఫలం మరికొన్ని రోజుల్లోనే వస్తుందన్నారు. అయితే.. ఎలక్షన్ల వరకు ఇలానే కృషి చేయాలంటూ కార్యకర్తలకు కర్తవ్య బోధ చేశారు.

కాగా.. మహారాష్ట్రలో పోటీ అంతా రెండు కూటముల మధ్యనే ఉంది. ఇందులో మహాయుతి కూటమిలో భారతీయ జనతా పార్టీ (బిజెపి), ఏక్‌నాథ్ షిండే శివసేన, అజిత్ పవార్ నేతృత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) ఉన్నాయి. మరోవైపు, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడి లో కాంగ్రెస్, ఉద్ధవ్ థాకరేకి చెందిన శివసేన (), శరద్ పవార్ వర్గానికి చెందిన ఔఅఖ (ూఖ), అఖిలేష్ యాదవ్ సమాజ్ వాదీ పార్టీ , ఇతర కొన్ని చిన్న పార్టీలు కలిసి పోటీ చేస్తున్నాయి. మహాయుతి కూటమిలో ఃఏఖ అత్యధికంగా 148 స్థానాల్లో పోటీ చేస్తోంది. షిండే వర్గానికి చెందిన శివసేన 85 స్థానాలలో, అజిత్ పవార్ నేతృత్వంలోని ఔఅఖ వర్గం 55 స్థానాల్లో పోటీ చేస్తోంది. మహా అఘాడీ వర్గంలో కాంగ్రెస్ 102 స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టింది. ఉద్ధవ్ థాకరే నేతృత్వంలోని శివసేన) 94 స్థానాల్లో, శరద్ పవార్ వర్గానికి చెందిన ఔఅఖ (ూఖ) 85 అసెంబ్లీ నియోజకవర్గాల్లో అభ్యర్థుల్ని నిలబెట్టింది. అఖిలేష్ యాదవ్ కు చెందిన ఎస్పీ తొమ్మిది స్థానాలకు అభ్యర్థులను నిలబెట్టగా.. మిగతా పార్టీలు 4 స్థానాల్లో పోటీ చేస్తున్నారు.

ఇదేమన్నా స్కామా?

అమెరికాలో ఉన్నత విద్యాభ్యాసానికి వెళ్లిన విద్యార్థులపై అక్కడి సామాజిక మాధ్యమాల్లో ప్రస్తుతం విపరీతంగా చర్చ జరుగుతోంది. ఇంతమంది ఇండియన్లు అమెరికాకు ఎందుకు వస్తున్నారని, డిగ్రీ కోసం కాకుండా అమెరికాలో ఉద్యోగం, వీసాల కోసం ప్రయత్నిస్తున్నారని యూజర్లు కామెంట్లు పెడుతున్నారు. అమెరికాలోని ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్ ఫాం రెడ్డిట్ లో ఓ యువతి చేసిన పోస్టు ప్రస్తుతం చర్చకు దారితీసింది. అమెరికాలో పుట్టిపెరిగిన 26 ఏళ్ల యువతి నంటూ చెప్పుకున్న సదరు యూజర్.. తాను కంప్యూటర్ సైన్స్ లో మాస్టర్స్ కోసం ఓ సాధారణ యూనివర్సిటీ కాలేజీలో చేరానన్నారు. తొలిరోజు క్లాసుకు వెళ్లినపుడు అక్కడున్న వారిని చూసి ఆశ్చర్యపోయానని వివరించారు. తన క్లాసులో 99 శాతం మంది విదేశీయులేనని, అందులోనూ ఇండియన్లేనని పేర్కొంది. ఆ యూనివర్సిటీ పెద్దగా పేరున్నదేమీ కాదని చెబుతూ.. ఇలాంటి కాలేజీలో ఇంతమంది విదేశీయులు చేరారంటే ఇదేమన్నా స్కామ్ అయి ఉంటుందా అని సందేహం వ్యక్తం చేసింది. ఇంతమంది ఇండియన్లు నిజంగా అమెరికాకు మాస్టర్స్ డిగ్రీ కోసమే వచ్చారా.. ఇక్కడ ఉద్యోగం సంపాదించుకుని, వీసా పొందాలని వచ్చే వారు చాలామంది నెలల తరబడి ఉద్యోగాల కోసం వెతుకుతున్నా దొరకడంలేదని చెప్పింది. ఎన్నో ఆశలతో వస్తున్న వారిలో చాలామంది యువతీయువకులు చివరకు బాధితులుగా మిగిలిపోతున్నారని సానుభూతి వ్యక్తం చేసింది. వారి పరిస్థితి చూస్తే, భవిష్యత్తుపై వారి ఆశలు వింటుంటే తనకు వారిపై జాలి కలుగుతోందని చెప్పింది. అదే సమయంలో క్లాస్

రూంలో వారి ప్రవర్తన సరిగా లేదని విమర్శించింది. ఓవైపు ప్రొఫెసర్ క్లాసు తీసుకుంటున్నా పలువురు విద్యార్థులు గట్టిగా మాట్లాడుతున్నారని, క్లాస్ రూంలో ఎలా ప్రవర్తించాలో వారికి తెలియదని ఎద్దేవా చేసింది. ఈ పోస్టుకు బదులిస్తూ.. అంతకుముందుతో పోలిస్తే ఇటీవలి కాలంలో అమెరికా వర్సిటీలలో చేరే భారత విద్యార్థుల సంఖ్య పెరుగుతోందని ఓ యూజర్ చెప్పారు. ఎడ్యుకేషన్ లోన్లు సులభంగా లభించడంతో పాటు యూనివ ర్సిటీల దరఖాస్తు విధానాలను సరళీకృతం చేయడమూ ఓ కారణమేనని వివరించారు. కాగా, అమెరికా ప్రభుత్వ గణాంకాల ప్రకారం.. 2022-23 విద్యాసంవత్సరంలో అమెరికాలోని వివిధ యూనివర్సిటీలలో చేరిన ఇండియన్ స్టూడెంట్ల సంఖ్య 2,68,923.. ఏటేటా దాదాపు ఇంతే మొత్తంలో భారత విద్యార్థులు అమెరికా వర్సిటీలలో చేరుతున్నారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై బీజేపీ, కాంగ్రెస్ చీఫ్‌లకు ఈసీ నోటీసు

న్యూఢిల్లీ: మహారాష్ట్ర జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల వేళ బీజేపీ, కాంగ్రెస్ పరస్పరం చేసుకున్న ఫిర్యాదులపై ఎన్నికల కమిషన్ చర్యలకు దిగింది. రెండు ప్రత్యర్థి పార్టీలు చేసిన ఫిర్యాదులపై స్పందన తెలియజేయాలంటూ బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు వేర్వేరుగా ఈసీ లేఖలు రాసింది. సోమవారం మధ్యాహ్నం ఒంటిగంట లోగా వారి వివరణను తమముందు ఫైల్ చేయాలని ఆదేశించింది. జార్ఖండ్, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు, ఉప ఎన్నికల్లో స్టార్ క్యాంపెయినర్లు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినట్టు నవంబర్ 11న బీజేపీ ఫిర్యాదు చేసినట్టు ఖర్గేకు రాసిన లేఖలో ఈసీ తెలిపింది. ఇదే తరహాలో నడ్డాకు కూడా ఈసీ లేఖ రాస్తూ, ఎన్నికల ప్రచారంలో స్టార్ క్యాంపెయినర్లు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారని నవంబర్ 13న కాంగ్రెస్ రెండు ఫిర్యాదులు చేసినట్టు తెలిపింది.

ఫిర్యాదులివే...

ఎన్నికలకు సిద్ధమైన మహారాష్ట్రలో రాహుల్ గాంధీ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తూ రాజ్యాంగం గురించి తప్పుడు ఆరోపణలు చేశారని, రాష్ట్రాల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నం చేశారని పేర్కొంటూ ఆయనపై బీజేపీ ఈసీకి ఫిర్యాదు చేసింది. బీజేపీ ప్రతినిధి బృందం నవంబర్ 6న ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను కలిసిందని, రాహుల్ తన ప్రసంగాల్లో రాష్ట్రాలను ఒకరిపై మరొకరిని ఉసిగొలిపే ప్రయత్నాలు చేశారని, అబద్ధాలు ప్రచారం చేశారని కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ నవంబర్ 11న మీడియాకు తెలిపారు. కాగా, కాంగ్రెస్ పార్టీ సైతం ఈసీకి రెండు ఫిర్యాదులు చేసింది. ఒకటి ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై కాగా, మరొకటి కేంద్ర హోం మంత్రి అమిత్‌షాపై చేసింది. మహారాష్ట్ర, జారా?ండ్‌లో వీరు తప్పుదారి పట్టించే విభజన ప్రసంగాలు చేశారని కాంగ్రెస్ ఆరోపించింది. తీవ్రమైన ఎన్నికల ఉల్లంఘనలకు పాల్పడటంపై విచారణ జరపాలని ఈసీని కోరినట్టు జైరాం రమేష్ తెలిపారు. ఈసీకి కాంగ్రెస్‌కు రాసిన లేఖల ప్రతులను కూడా ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

రెండు విడతల జారా?ండ్ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా తొలివిడత నవంబర్ 13న జరుగగా, రెండో విడత నవంబర్ 23న జరగాల్సి ఉంది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు సైతం ఒకే విడతలో నవంబర్ 20న జరగనున్నాయి. రెండు రాష్ట్రాల కౌంటింగ్ నవంబర్ 23న జరిపి అదేరోజు ఫలితాలు ప్రకటిస్తారు.

చంద్రబాబు సోదరుడు రామ్మూర్తినాయుడు కన్నుమూత

హైదరాబాద్ : ముఖ్యమంత్రి చంద్రబాబు సోదరుడు, టాలీవుడ్ హీరో నారా రోహిత్ తండ్రి రామమూర్తి నాయుడు శనివారం కన్ను మూశారు. కొద్దిరోజుల కిందట అనారోగ్యానికి గురైన ఆయన, హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో సీఎం చంద్రబాబుకు ఈ విషయం తెలిసింది.చిన్నాన్న ఆరోగ్యం విషయంలో తెలియగానే అన్ని కార్యక్రమాలను రద్దు చేసుకున్నారు మంత్రి లోకేష్. అసెంబ్లీ నుంచి నేరుగా గన్నవరం ఎయిర్‌పోర్టుకు వెళ్లారు. అక్కడి నుంచి హైదరాబాద్‌కు వెళ్లారు. తీవ్ర అస్వస్థతో హైదరాబాద్‌లో గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రిలో వెంటి లేటర్‌పై చికిత్స పొందుతూ రామ్మూర్తి నాయుడు కన్ను మూసినట్లు నందమూరి రామకృష్ణ వెల్లడించారు. ఆయన మరణానికి సంతాపం ప్రకటించారు. ప్రస్తుతం ఢిల్లీలో ఉన్న చంద్రబాబు.. సోదరుడి మరణవార్త తెలియగానే హైదరాబాద్‌కు బయల్దేరారు.ఏఐజీ హాస్పిటల్ రిలీజ్ చేసిన హెల్త్ బులిటిన్ ప్రకారం.. ఈ నెల 14న ఉదయం 8 గంటలకు రామమూర్తి నాయుడు కార్డియాక్ అరెస్ట్‌తో అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయన కుటుంబ సభ్యులు హుటాహుటిన హాస్పిటల్‌కు తరలించారు. అప్పటి నుంచి ఆయనకు వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందిస్తున్నారు. శనివారం ఆయన ఆరోగ్య పరిస్థితి మరింత విషమించింది. మధ్యాహ్నం 12 గంటల 45 నిమిషాలకు రామ్మూర్తి నాయుడు మరణించినట్లు వైద్యులు స్పష్టం చేశారు.నారా కర్జురనాయుడు-అమ్మన్నమ్మ దంపతుల రెండో కుమారుడు రామ్మూర్తి నాయుడు. సీఎం చంద్రబాబుకు తమ్ముడు. టీడీపీలో చేరిన రామమూర్తి నాయుడు 1994లో చంద్రగిరి నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో ఆయన ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత రాజకీయాల నుంచి తప్పుకున్నారు. రామమూర్తి నాయుడుకి ఇద్దరు పిల్లలు. ఒకరు హీరో రోహిత్ కాగా, మరొకరు గిరీష్.

ఖలిస్తానీ ఉగ్రవాది అర్ష్ దల్లాను భారత్ రప్పిస్తారా..? కెనడా విదేశాంగ మెలోనీ ఏం చెప్పారంటే..?

అరెస్టయిన ఖలిస్తానీ ఉగ్రవాది అర్ష్ దల్లా భారత్‌కు అప్పగించాలని కోరుతామని కేంద్రం చెప్పిన విషయం తెలిసిందే. అయితే, ఉగ్రవాదిని భారత్‌కు అప్పగిస్తారా? అని కెనడా విదేశాంగ మంత్రిని మెలోనీ జాలీని ప్రశ్నించగా.. ఈ విషయం తనకు ఎలాంటి సమాచారం లేదన్నారు. ఖలిస్తానీ ఉగ్రవాది అర్ష్ దల్లా భారత్‌లో మోస్ట్ వాంటెడ్ జాబితాలో ఉన్నాడు. ఇటీవల అతన్ని కెనడా పోలీసులు అరెస్టు చేశారు. అయితే, దల్లాను భారత్‌కు అప్పగించాలని కోరుతామని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. మెలోనీ జాలీని భారత్ డిమాండ్‌పై ప్రశ్నించగా.. ఈ విషయం ఇంకా విచరణలోనే ఉందని.. దానిపై ఇప్పుడు ఏమీ చెప్పలేనన్నారు. భారత దౌత్యవేత్తల నుంచి ఏదైనా సమాచారం కోరితే వారితో మాట్లాడుతామని.. అప్పగింత విజ్ఞప్తిపై నిర్దిష్ట సమాచారం లేదన్నారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ స్థాయిలో చర్చలు కొనసాగిస్తామన్నారు. కెనడాలో కాల్పుల కేసులో అర్ష్ దల్లా అక్టోబర్ 28న అరెస్టయ్యాడు. అర్ష్ దల్లా భారత్ నుంచి పరారై కెనడాలో ఆశ్రయం పొందుతున్నాడు. అతనిపై హత్య, హత్యాయత్నం, దోపిడీ, ఉగ్రవాద చర్యలకు పాల్పడడం తదితర 50కిపైగా కేసులు నమోదయ్యాయి. మే 2022లో దల్లాపై రెడ్ కార్నర్ నోటీసు జారీ అయ్యింది. 2023 సంవత్సరంలో అర్ష్ దల్లాను భారత్ ఉగ్రవాదిగా ప్రకటించింది. అతన్ని అప్పగించాలని గతంలో కెనడా ప్రభుత్వాన్ని కేంద్రం కోరింది. భారత్, కెనడా మధ్య సంబంధాలు దెబ్బతిన్న తరుణంలో అర్ష్ దల్లా ఉదంతం మరోసారి వెలుగులోకి వచ్చింది. ఇటీవల, కెనడాలోని హిందూ దేవాలయంపై ఖలిస్తాన్ తీవ్రవాదులు దాడి చేయగా.. ప్రధాని నరేంద్ర మోదీ సైతం ఘటనపై విమర్శలు గుప్పించారు.

40 నిమిషాల్లోనే ఢిల్లీ టు శాన్‌ఫ్రాన్సిస్కో

న్యూయార్క్ : వ్యోమనౌక అంటే వ్యోమగాములను అంతరిక్షంలోకి తీసుకెళ్లేది అనే అర్థం మారే అవకాశం ఉన్నది. వ్యోమనౌకను సూపర్‌ఫాస్ట్ విమానంగా వినియోగించేందుకు స్పేస్‌ఎక్స్ సీఈఓ ఎలాన్ మస్క్ కొత్త ప్రణాళికలు రచిస్తున్నట్టు తెలుస్తున్నది. ప్రపంచంలోని ప్రధాన నగరాల మధ్య ప్రయాణ సమయాన్ని తగ్గించాలని మస్క్ భావిస్తున్నారట. తన స్పేస్‌ఎక్స్ సంస్థకు చెందిన స్టార్‌షిప్ వ్యోమనౌక ద్వారా అంగారకుడిపైకి మనుషులను పంపించాలని ఇంతకాలంగా మస్క్ ప్రణాళిక. అయితే, భూమిపై మనుషుల ప్రయాణ సమయాన్ని తగ్గించేందుకు స్టార్‌షిప్‌ను వినియోగించాలని మస్క్ వ్యూహాలు రచిస్తున్నట్టు ఒక కథనం వెలువడింది. స్టార్‌షిప్ ద్వారా సాధారణ విమాన ప్రయాణ దూరాన్ని దాదాపు 2,200 శాతం తగ్గించొచ్చని మస్క్ భావిస్తున్నట్టు 'యూనిలాడ్ టెక్' వార్తాసంస్థ పేర్కొన్నది.

గంటకు 27 వేల కిలోమీటర్ల వేగం..

మొదట అమెరికాలోని న్యూయార్క్ నుంచి చైనాలోని షాంఘై మధ్య స్టార్‌షిప్‌ను నడిపించాలని మస్క్ ప్రణాళికలు రచిస్తున్నట్టు వార్తాసంస్థ తెలిపింది. ఈ రెండు నగరాల మధ్య విమాన ప్రయాణ దూరం దాదాపుగా 14 గంటల 50 నిమిషాలు. స్టార్‌షిప్‌లో మాత్రం 39 నిమిషాల్లో చేరుకోవచ్చట. గంటకు 27 వేల కిలోమీటర్ల గరిష్ఠ వేగంతో ప్రయాణించే సామర్థ్యం స్టార్‌షిప్ వ్యోమనౌకకు ఉంది. రెండో దశలో లండన్ నుంచి న్యూయార్క్‌కు, పారిస్ నుంచి న్యూయార్క్‌కు, ఢిల్లీ నుంచి శాన్ ఫ్రాన్సిస్కోకు సైతం స్టార్‌షిప్‌ను నడిపించాలని మస్క్ భావిస్తున్నారట. ఇది కనుక అందుబాటులోకి వస్తే ప్రయాణ సమయం బాగా తగ్గి ఢిల్లీ నుంచి శాన్ ఫ్రాన్సిస్కోకు కేవలం 40 నిమిషాల్లోనే చేరుకోవచ్చు.

యూపీలో ఘోర రోడ్డు ప్రమాదం

పొగమంచు ఏడుగురి ప్రాణాలు తీసింది. వీరిలో అప్పుడే పెళ్లి చేసుకుని వస్తున్న జంట కూడా ఉంది. ఉత్తరప్రదేశ్‌లోని బిజ్నోర్‌లో ఈ ఉదయం జరిగిందీ విషాదం. పొగమంచు కమ్మేయడంతో బాధితులు ప్రయాణిస్తున్న వాహనానికి ముందు వెళ్తున్న టెంపో కనిపించకపోవడంతో దానిని బలంగా ఢీకొట్టింది. దీంతో ఏడుగురు అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కొత్త జంటకు నిన్న సాయంత్రమే ఝూర?ండ్‌లో వివాహమైంది. అనంతరం వాహనంలో ధామ్‌పూర్‌లోని వరుడి ఇంటికి వస్తుండగా ఈ ఘటన జరిగింది. ముందు వెళ్తున్న టెంపోను బలంగా ఢీకొట్టడంతో వాహనాలు రెండూ పక్కనే ఉన్న లోయలోకి పడిపోయాయి. ప్రమాద సమయంలో వధూవరులు, అత్తమామలు, వరుడి సోదరుడు సహా వాహనంలో 11 మంది ఉన్నారు. ప్రమాదంలో నవదంపతులతోపాటు వారి కుటుంబంలోని మరో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. పొగమంచు కారణంగా దారి కనిపించకపోవడం వల్లే ఈ ఘటన జరిగిందని పోలీసులు ప్రాథమికంగా తేల్చారు. ప్రమాదంపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారికి మెరుగైన వైద్యసాయం అందించాలని అధికారులను ఆదేశించారు.

మూసీ మే లూటో.. ఢిల్లీ మే బాటో..

-మొదటిపేజీ తరువాయి

తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటింది. ఢిల్లీ వాళ్లకు కోపం వస్తే పదవి ఎప్పుడు ఊడుతుందో తెలియదు. రాహుల్ గాంధీకి డబ్బులు కావాలి. ప్రియాంక గాంధీ కూడా ఉన్నారు. వాళ్లకు డబ్బులు పంచాల్సిందే. అందుకే మూటలు పంపే పనిలో ఉన్నారని కేటీఆర్ విమర్శించారు.

తెలంగాణలో పదేళ్లలో భారీగా భూముల ధరలు పెరిగాయి. అప్పుడు మేము పారదర్శకంగా భూముల వేలం వేస్తే ఒక ఎకరాకు వందకోట్లు పోయింది. అప్పుడు కూడా అందులో స్కాం ఉందని రేవంత్ రెడ్డి ఆరోపణలు చేశాడు. ఓఆర్ఆర్ లీజును ఒక సంస్థకు రూ. 7 వేల కోట్లకు ఇస్తే లక్ష కోట్లు వచ్చేదాన్ని రూ. 7 వేల కోట్లే ఇచ్చారన్నాడు. మరీ ఇప్పుడు మున్సిపల్ మినిస్టర్ నువ్వే కదా? ఆ టెండర్ రద్దు చేసి రూ. లక్ష కోట్లు తీసుకురా. నేను కోకాపేట భూముల్లో అవినీతి చేశానని అన్నావ్. విచారణ జరుపు. తప్పు చేస్తే శిక్ష వేయ్ అని రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు.

కేసీఆర్ అంటే ఒక వ్యక్తి కాదు.. బీఆర్ఎస్ అంటే ఒక సామాన్య శక్తి కాదు

కేసీఆర్ అంటే ఒక వ్యక్తి కాదు.. బీఆర్ఎస్ అంటే ఒక సామాన్య శక్తి కాదు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఇవాళ బీఆర్ఎస్ పార్టీకి పల్లెల్లో, పట్టణాల్లో లక్షలాది మంది కార్యకర్తలు ఉన్నారని కేటీఆర్ తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని పలువురు

కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు.

మీ అందరికీ రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు తెలుసు. ఏ జరుగుతోందో మీకు తెలుసు. మీకు ఒక్క విషయం ప్రత్యేకంగా గుర్తు చేస్తున్నాను. రాష్ట్ర ఏర్పడిన సమయంలో హైదరాబాద్‌లో ముఖ్యంగా రాజేంద్ర నగర్‌తో పాటు పలు నియోజకవర్గాల్లో అనుమానాలు ఉండేది. హైదరాబాద్‌కు పెట్టుబడులు రావు.. ఉన్న పెట్టుబడులు తరలిపోతాయి.. అభివృద్ధి కుంటుపడతది.. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటది. హిందూ - ముస్లింల మధ్య గొడవలు జరుగుతాయని ప్రచారాలు జరుగుతుండేవి. కానీ కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి మన కులంగా, సంక్షేమమే మన మతంగా అందర్నీ కలుపుకొని పోయి సమపాలల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించారు. ఆ విధంగా పదేండ్లు నాటి సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని పరిపాలించారు. దీంతో అన్ని రంగాల్లో తెలంగాణ దేశానికి రోల్‌మోడల్‌గా నిలిచిందని కేటీఆర్ గుర్తు చేశారు.

ఎమ్మెల్యేలు పార్టీని వదిలిపెట్టిపోయినా.. పదవుల కోసం పోయినా మేం మాత్రం మీతో ఉంటామని పార్టీని వదిలిపెట్టకుండా ఉన్న గులాబీ సైనికులకు శిరసు వంచి నమస్కరిస్తున్నాను. కష్టాలు అందరికి వస్తాయి. గెలుపోటములు కొత్తకాదు. 2001లో కేసీఆర్ పార్టీ పెట్టినప్పుడు ఆయన వెంట పిడికెడు మంది ఉండే. ఇవాళ లక్షలాది కార్యకర్తలు ఉన్నారు. పల్లె పట్టణాల్లో బీఆర్ఎస్ పార్టీ విస్తరించింది. కేసీఆర్ అంటే ఒక వ్యక్తి కాదు.. బీఆర్ఎస్ అంటే ఒక సామాన్య శక్తి కాదు. కొందరు పిచ్చి కలలు కంటున్నారు. కేసీఆర్, బీఆర్ఎస్‌ను ఫినిష్ చేస్తా అని రేవంత్ రెడ్డి అంటున్నారు. నీలాగా ఈ 24 ఏండ్లలో చాలా మంది ప్రగ్భలాలు పలికారు.. పిచ్చి ప్రేలాపనలు చేశారు. కేసీఆర్‌ను ఫినిష్ చేస్తా అన్నవారే ఫినిష్ అయ్యారు. చరిత్రలోకి తొంగి చూడాలని రేవంత్‌ను కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కేసీఆర్ నడుం బిగించకపోతే ఇవాళ సీఎంగా రేవంత్ ఉంటుండేనా అని ఆలోచించాలి. అధికారం, పదవులు తాత్కాలికం. కానీ ప్రజల గుండెల్లో స్థానం శాశ్వతంగా ఉంటుంది. అది కేసీఆర్‌కు మాత్రమే సొంతమనే మాట విజ్ఞప్తి చేస్తున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు.

రేవంత్ పాలనకు పరాకాష్ట లగచర్ల ఘటన

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరిపాలనకు పరాకాష్ట లగచర్ల ఘటన అని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ మండిపడ్డారు. లగచర్ల బాధితులతో కలిసి బీఆర్ఎస్ నేతలు కలిసి ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను శనివారం కలిశారు. కమిషన్ చైర్మన్‌కు పిటిషన్‌ను సమర్పించారు. బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలని కోరిన నేతలు కోరారు. అనంతరం సత్యవతి రాథోడ్ మీడియాతో మాట్లాడారు. కలెక్టర్, అధికారులపై దాడి చేశారని అమాయకులైన రైతులపై అక్రమ కేసులు పెట్టారని, దాడి చేశారని మండిపడ్డారు. రేవంత్ నియోజకవర్గంలో ఫార్మా కంపెనీ కోసం గిరిజనుల భూమి మాత్రమే ఉందా ? అంటూ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి అధికారం , దూరంకారం గిరిజనులపై చూపిస్తున్నాడని మండిపడ్డారు. భూమిపుత్రుల భూములను గుంజుకొనే ప్రయత్నం మానుకోవాలని హితవు పలికారు. వారి కడుపుకాలి తిరగపడితే వారిపై హత్యాయత్నం కేసులు పెట్టారని మండిపడ్డారు. ఫార్మా సిటీ ప్రయత్నాన్ని విరమించుకొని.. గిరిజనులపై పెట్టిన కేసులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులపై జరిగిన దాడిని వ్యతిరేకిస్తున్నామని.. కానీ, ఒక కలెక్టర్ అక్కడికి వెళ్తే ఒక్క పోలీస్ అధికారి లేకపోవడంపై అనుమానం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఇంటలిజెన్స్ ఏమైంది ? అంటూ నిలదీశారు. ముఖ్యమంత్రి ఇప్పటికైనా కక్ష రాజకీయాలు మానుకొని పాలనపై దృష్టి పెట్టాలని సూచించారు.

దాడులు చేసిన పోలీసులపై కేసులు పెట్టాలి :

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

లగచర్లలో దాడి జరిగింది అధికారులపై కాదని.. గిరిజన ప్రజల మీద అని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. గిరిజన మహిళలపై దాడులు చేసిన పోలీసులపై ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టాలని కమిషన్‌ను కోరారు. గిరిజన ప్రజలకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ న్యాయం చేస్తుందని నమ్ముతున్నామన్నారు. గిరిజన ప్రజల ఫై లైంగిక దాడులు చేశారని మహిళలు చెపుతున్నారని.. ఈ అంశంపై సమగ్ర దర్యాప్తు జరిపించి న్యాయం చేయాలని కోరారు. అనంతరం ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ.. ఫార్మా కంపెనీకి కమిషన్ వ్యతిరేకం కాదన్నారు. భూములు కోల్పోతున్న గ్రామస్తులు తమను కలిశారని.. భూములు కోల్పోతున్న ప్రజలకు న్యాయం చేయాలన్నారు. స్వేచ్ఛగా జీవించే హక్కు అంబేద్కర్ కల్పించారని.. లగచర్ల గ్రామంలో కమిషన్ త్వరలో పర్యటిస్తుందని.. కమిషన్ ఎస్సీ, ఎస్టీలకు అండగా ఉంటుందని.. అన్యాయం జరిగితే కమిషన్ అసలు ఊరుకోదన్నారు. అధికారులపై జరిగిన దాడులు కమిషన్ ఖండిస్తుందన్నారు. కమిషన్‌ను కలిసిన వారిలో ఎమ్మెల్యేలు కోవలక్ష్మి, అనిల్ జాదవ్, నాయకులు, జాన్సన్ నాయక్, రూప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

రెండోసారి కులగణన?

-మొదటిపేజీ తరువాయి

ప్రైవేటు ఉద్యోగులు సెలవులు పెట్టారు. టిక్కెట్లు దొరకని, డబ్బు పెట్టుకోలేని వారు మహారాష్ట్ర నుంచి సైకిల్ తొక్కుకుంటూ తెలంగాణ వచ్చి సర్వేల్లో పాల్గొన్నారు. లండన్, గల్ఫ్ దేశాల నుంచి విమానాల్లో వచ్చి మరీ సర్వేలో పాల్గొన్నారు.ఆ రోజు సర్వే సమయానికి ఇంట్లో లేకపోతే మనం తెలంగాణ వాళ్లం కాకుండా పోతాం అనేంతగా దాని గురించి ప్రచారం జరిగింది.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ వెంటనే ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, భూ యాజమాన్య, వృత్తి సంబంధ అంశాలకు సంబంధించిన కచ్చితమైన సమాచారం కావాలని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించారు.దీంతో 3.85 లక్షల మంది ప్రభుత్వ సిబ్బందిని ఉపయోగించి, కోటీ ఆరు లక్షల ఫారాలు ప్రింట్ చేసి, తెలంగాణలో ఎవరూ సర్వే మిస్ కాకూడదంటూ భారీ ఎత్తున ప్రచారం చేసి, 8 అంశాలపై 94 ప్రశ్నలతో విస్తృతంగా చేసిన సర్వే అది.ఆ సర్వేలో కోటి మూడు లక్షల కుటుంబాలు పాల్గొన్నాయని అంచనా. దీని కోసం ప్రత్యేక సాఫ్ట్ వేర్ రూపొందించి, దాదాపు 25 వేల మంది డేటా ఎంట్రీ సిబ్బందిని ఉపయోగించి, మనుషులకున్న భూముల నుంచి రోగాల వరకూ సమాచారం సేకరించి, క్రోడీకరించి, వాడుకోవడానికి వీలుగా భద్రపరిచారు.భారతదేశ చరిత్రలో ఎక్కడా ఇంత పకడ్బందీగా, ఇంత విస్తృతంగా, ఒకేరోజు సర్వే జరగలేదని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ) తమ శిక్షణా తరగతుల్లో చెప్పేంతగా జరిగిన సర్వే అది. లిమ్కా బుక్ రికార్డులకూ ఎక్కిన సర్వే అది. ప్రభుత్వ రంగ సాఫ్ట్ వేర్, డేటా ఇన్ఫర్మేటిక్స్ విభాగం వారికి అయితే అదొక కేస్ స్టడీ.ఈ సర్వేపై కోర్టుల్లో పదుల సంఖ్యలో కేసులు కూడా వేశారు.ఆ సర్వేల ఫారాల ప్రింటింగుకే 6 కోట్లరూపాయలు ఖర్చయింది. డేటా ఎంట్రీకి కాలేజీల గదులు వాడుకున్నారు. సర్వే చేసిన వారంతా ప్రభుత్వ సిబ్బంది కాబట్టి అదనపు ఖర్చు లేదు. సిబ్బంది జీతాలు, డేటా స్టోరేజీ, డేటా ఎంట్రీలు మినహా మొత్తంమ్మీద 34 కోట్ల వరకూ ఖర్చు అయిందని ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ అంచనా.అయితే, ఈ సర్వే కోసం ఎంత ఖర్చు చేశారో ప్రభుత్వం ఇంతవరకూ వెల్లడించలేదు.ఆ సర్వేపై కోర్టులో కేసులు ఉండటం వల్లనే బీఆర్ఎస్ పార్టీ బయట పెట్టలేదు. కోర్టులే సమాచారాన్ని గోప్యంగా ఉంచాలని చెప్పాయి. కానీ ఆ సమాచారాన్ని ప్రభుత్వం తన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కోసం విస్తృతంగా ఉపయోగించింది. దేశంలో ఎవరూ పెట్టనన్ని పథకాలు తెలంగాణలో ప్రారంభం కావడానికి అదే కారణం. గొర్లు, బర్లు నుంచి రైతు బంధు వరకూ పథకాలన్నీ ఆ సర్వే వల్లనే వచ్చాయి. దానివల్లే తెలంగాణలో తలసరి ఆదాయం పెరిగింది" అని బీఆర్ఎస్ నాయకుడు దాసోజు శ్రవణ్ చెప్పారు.అప్పటి కేసీఆర్ ప్రభుత్వం కాని, ఇప్పటి రేవంత్ ప్రభుత్వం కాని ఆ సర్వే సమాచారం బయట పెట్టలేదు. గతంలో ఆ సర్వే గురించి ఎన్నోసార్లు మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ నేతలు ఇప్పుడు దాని గురించి మాట్లాడటం మానేసి, మళ్లీ అలాంటి సర్వేనే మొదలు పెట్టారు."కేసీఆర్ పాలనలో సమగ్ర సర్వే పేరుతో ఒకటి చేయించారు. ఆ రిపోర్ట్ ఏమైంది? కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆ రిపోర్టును బయట పెట్టవచ్చు కదా. ఒక రిపోర్ట్ ఉండగా మళ్లీ బీసీ గణన ఎందుకు, కులాలు మారతాయా? ఇదంతా టైమ్ పాస్ వ్యవహారం" అని కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శించారు .గతంలో చేసిన సర్వేని ఈ ప్రభుత్వం వాడుకోవచ్చు. కానీ అలా చేస్తే కేసీఆర్‌కు పేరు వస్తుందని రేవంత్ భయం. రిజర్వేషన్ కేసుల విషయంలో కోర్టులకు కేసీఆర్ చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే డేటా ఇస్తే సరిపోతుంది. కానీ కేసీఆర్ హయాంలో వచ్చిన డేటా ఆధారంగా తాను నిర్ణయాలు తీసుకోకూడదన్న కారణంతోనే కొత్త సర్వే చేపట్టారు. ఈ సర్వే లోపభూయిష్టమైనది. ఇది కోర్టుల్లో నిలబడని సర్వే" అని దాసోజు శ్రవణ్ ఆరోపించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ కుటుంబానికి ప్రయోజనం చేకూరేలా సమగ్ర కుటుంబ సర్వే పేరిట వివరాలు సేకరించారు. ఆ వివరాలు నాడు కేసీఆర్ బయటపెట్టలేదు. ఇప్పుడు రేవంత్ రెడ్డి కుటుంబానికి ప్రయోజనం చేకూర్చేందుకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు మాత్రమే సంక్షేమ పథకాలు వర్తింపజేసేలా సర్వే చేపడుతున్నట్లుగా కనిపిస్తోంది. కుల గణన సర్వే రిపోర్టుకు సంబంధించి కోర్టులో ఇబ్బందులు తలెత్తితే దోషులు కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి మాత్రమే" అని బీజేపీ నాయకుడు కాసం వేంకటేశ్వర్లు అన్నారు.బీఆర్ఎస్ సర్వే సమాచారం బయట పెట్టకపోవడానికి హైకోర్టు కేసు ఒక సాకు మాత్రమే, అనధికారికంగా ఆ సమాచారం చాలా మందికి ఇచ్చారు. పైగా అది అశాస్త్రీయ సమాచారం. ఇక రేవంత్ చేపడుతున్న సర్వేలో ప్రశ్నలు కూడా అశాస్త్రీయమే. బీసీల్లో ఏ తరం వారు ఎందరు చదువుకున్నారు? అనే సమాచారం అందులో లేదు. ఎందరు వలస పోతున్నారు అనే సమాచారం కూడా అందులో లేదు. హడావుడిగా చేస్తున్నారు. ఈ రెండు సర్వేలతో బీసీల నిజమైన స్థితిగతులు తేలవు. ఇందులో ఉపకులం ప్రస్తావన లేదు. రాహుల్ చెప్పారని చేస్తున్నారు తప్ప రేవంత్‌కి చిత్తశుద్ధి లేదు" అని సీనియర్ పాత్రికేయుడు దుర్గం రవీందర్ అన్నారు .

లగచర్ల దాడి ఘటనలో కొనసాగుతున్న అరెస్ట్‌ల పర్వం

-మొదటిపేజీ తరువాయి

లింగ్యానాయక్, తాండూరు సబ్-కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ విజయకుమార్, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డిపై రైతులు, గ్రామస్థులు రాళ్లు, కర్రలతో దాడులు చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనకు సీరియస్ తీసుకున్న పోలీసులు.. దాడికి పాల్పడిన వారిని అరెస్ట్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఫోటోలు, వీడియోల ఆధారంగా నిందితులను గుర్తించిన పోలీసులు.. లగచర్ల దాడిలో పోలీసులు మొత్తం 47 మంది నిందితులను గుర్తించగా.. మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, మరో 21 మందిని రిమాండ్ చేశారు. దాడిలో కీలకంగా వ్యవహరించిన సురేశ్‌రాజ్, దేవదాస్, గోపాల్‌నాయక్, విజయ్, విఠల్ పరారీలో ఉన్నారు. వీరిని అరెస్టు చేసేందుకు నాలుగు ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయి. అరెస్ట్‌ల నేపథ్యంలో ఆ మూడు గ్రామాల్లో నిశబ్ద వాతావరణం చోటు చేసుకుంది. ఈ దాడిలో సురేష్ ప్రధాన సూత్రధారిగా పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం పరారీలో ఉన్న అతడి కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు. సురేశ్ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడిగా కొనసాగుతున్నాడని, దాడికి ముందు.. ఆ తర్వాత కూడా అతడి ఫోన్ నుంచి కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డితో 42 సార్లు మాట్లాడినట్లు కాల్‌డేటా రికార్డ్ (సీడీఆర్) ద్వారా గుర్తించారు. సురేశ్ తనకు ఫోన్ చేసిన విషయం వాస్తవమేనని, భూసేకరణకు వచ్చిన అధికారులతో శాంతంగా మాట్లాడాలని సూచించినట్లు నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ కేసుకు సంబంధించి పట్నం నరేందర్ రెడ్డిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే.

అసలు మీ స్టాండ్ ఏంటి?

-మొదటిపేజీ తరువాయి

అయినా నిజం మాట్లాడాలి. ఆ దేవుని సాక్షిగా వాస్తవాలు చెప్పాలి. రాష్ట్రానికి నిధులు మంజూరు చేయడంలో ఎందుకు నిర్లక్ష్యంగా ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి తీసుకొచ్చావా..? మీరు అసలు తెలంగాణ బిడ్డేనా.. మీరు ఒక్కసారి డీఎస్ఏ పరీక్ష చేసుకోండి. పార్లమెంట్‌లో తెలంగాణ రాష్ట్ర బిల్లు ఎలా పాస్ అయ్యిందో మీకు తెలుసా..? ఆ రోజులు మరచిపోయారా అని' మంత్రి పొన్నం ప్రభాకర్ నిప్పులు చెరిగారు.

అసలు మీ స్టాండ్ ఏంటి..

'రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటును మీరు వ్యతిరేకిస్తున్నారా..? ప్రజాభిప్రాయ సేకరణ కోసం వచ్చిన అధికారులతో ప్రవర్తించేది అలాగేనా..? జిల్లా మేజిస్ట్రేట్ అయినా కలెక్టర్‌పై దాడి చేయడాన్ని సమర్థిస్తారా..? ఆ దాడిని ఖండించని మీరు కేంద్రమంత్రిగా ఉండే అర్హత కోల్పోయారు. కలెక్టర్, అధికారులపై దాడి చేసిన వారు, చేయించిన వారిని వదిలే ప్రసక్తే లేదు. ఈ ఘటనపై మీ వైఖరి ఏంటో చెప్పాలి. మీ పార్టీ స్టాండ్ ఏంటో బహిరంగ పరచాలి. కేంద్రమంత్రిగా రాష్ట్రానికి ఏం చేశావ్. ఎంపీగా సికింద్రాబాద్‌కు ఏం చేశావ్. ఇదే అంశంపై దమ్ముంటే బహిరంగ చర్చకు రా అని' పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు.

శంషాబాద్ ఎయిర్‌పోర్టులో విమానం ఎమర్జెన్సీ ల్యాండ్.. ఏం జరిగిందంటే

హైదరాబాద్, నవంబర్ 16: విమానాలకు బాంబు బెదిరింపు కాల్స్ ఆగడం లేదు. తాజాగా బాంబు బెదిరింపులతో శంషాబాద్ ఎయిర్‌పోర్టులో విమానం అత్యవసరంగా ల్యాండింగ్ అయ్యింది. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి బ్యాంకాక్‌కు విమానం బయలుదేరింది. అయితే విమానం బయలుదేరిన కాసేపటికే ఓ కాల్ కాలవడంతో ఎమర్జెన్సీగా విమానాన్ని ల్యాండ్ చేశారు. విమానంలో బాంబు ఉందంటూ ఓ అజ్ఞాత వ్యక్తి ఫోన్ చేసి చెప్పడంతో వెంటనే విమానాన్ని తిరిగి శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఎమర్జెన్సీ ల్యాండింగ్ అయ్యింది. విమానంలో ప్రయాణికులను దింపి భద్రతా సిబ్బంది తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో ఎటువంటి బాంబు లేదని నిర్ధారించారు. ఇది ఫేక్ కాల్‌గా అధికారులు తేల్చారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఓ విమానంలో బాంబు పెట్టారంటూ కాల్ రావడంతో అధికారులంతా తీవ్ర ఆందోళనకు గురయ్యారు. హైదరాబాద్ నుంచి బ్యాంకాక్‌కు వెళ్తున్న విమానంలో బాంబు ఉందంటూ సిబ్బందికి సమాచారం రావడంతో వెంటనే అప్రమత్తమైన అధికారులు విమానాన్ని ఎయిర్‌పోర్టులో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. సీఐఎస్ఎఫ్ అధికారులతో పాటు మిగిలిన అధికారులు పూర్తిస్థాయిలో విమానాన్ని తనిఖీలు చేశారు. అత్యవసరంగా ల్యాండింగ్ చేసిన తర్వాత దాదాపు గంటకు పైగా అధికారులు విమానాన్ని పూర్తిస్థాయిలో సోదాలు చేశారు. అయితే విమానంలో ఎలాంటి బాంబు లేదని.. ఆ కాల్ ఫేక్ కాల్ అని అధికారులు గుర్తించారు. మరోవైపు ఓ ప్రయాణికుడు కూడా విమానంలో బాంబు పెట్టారని చెప్పడంతో అతడిని కూడా ఎయిర్‌పోర్టు అధికారులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అయితే గత రెండు వారులుగా శంషాబాద్ విమానాశ్రయానికి ఐదోసారి బాంబు బెదిరింపు కాల్ వచ్చింది. అలాగే దేశవ్యాప్తంగా కూడా వరుసగా ఎయిర్‌పోర్టులకు బాంబు బెదిరింపు కాల్స్ వస్తున్నాయి. అందులో భాగంగానే శంషాబాద్ విమానాశ్రయానికి దాదాపు ఐదు సార్లు బాంబు బెదిరింపు కాల్స్ రావడంతో సీఐఎస్ఎఫ్ అధికారులు ఆందోళన చెందుతున్న పరిస్థితి. ఈరోజు కూడా బాంబు బెదిరింపు కాల్ రావడంతో.. ప్రయాణికులు ఎవరూ కూడా ఆందోళన చెందవద్దని చెబుతూ వారిని విమానంలో నుంచి దింపేసిన తర్వాత పూర్తిస్థాయిలో తనిఖీలు చేశారు. అయితే బాంబు లేకపోవడంతో పాటు ఫేక్ కాల్ అని అధికారులు గుర్తించారు. అలాగే కాల్ చేసిన వ్యక్తితో పాటు సదరు ప్రయాణికుడిని కూడా అధికారులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

బీఆర్ఎస్‌కు నూకలు చెల్లాయి

మొదటిపేజీ తరువాయి

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెలు తీవ్ర విమర్శలు గుప్పించారు. లగచర్లపై బీఆర్ఎస్ చేసిన దుర్మార్గపు చర్యలు బయటపడ్డాయని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కేటీఆర్ ఎక్కడున్నారని ప్రశ్నించారు. కేటీఆర్ తండ్రి చాటు పిలగాడని విమర్శించారు. ఇవాళ(శనివారం) సీఎల్పీ మీడియా సెంటర్‌లో మందుల సామెలు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తండ్రిని అడ్డుపెట్టుకుని కేటీఆర్ అరాచకం చేశారని ఆరోపించారు. తెలంగాణ రాకముందు మీ ఆస్తులు ఎన్ని అని ప్రశ్నించారు. రాబందుల రాజ్యం కేసీఆర్ కుటుంబానిదేనని విమర్శలు చేశారు. కేసీఆర్ కుటుంబంలో ఉన్న ఆరుగురు రాబందులేనని ఆక్షేపించారు. కలెక్టర్లను మాజీ సీఎం కేసీఆర్ బానిసలుగా చేశారని ధ్వజమెత్తారు. ఐఏఎస్‌లతో కాళ్లు మొక్కించుకోవడం, దాడి చేయడం బీఆర్ఎస్ నాయకుల పని అని మందుల సామెలు ఆరోపించారు.

ప్రభుత్వానికి కొండంత ప్రజాబలం

"కాళ్లు మొక్కిన వారిని కేసీఆర్ ఎమ్మెల్సీలను చేశారు. నీ జేజమ్మ వచ్చినా మమ్మల్ని ఏం చేయలేరు. ప్రభుత్వానికి కొండంత ప్రజాబలం ఉంది. మమ్మల్ని గోరంత కూడా ఏం చేయలేరు. రేవంత్ ఎక్కడ దోచుకున్నాడో చెప్పండి. తెలంగాణ పేరు మీద బీఆర్ఎస్ నాయకులు లీడర్లు అయ్యారు. రేవంత్ రెడ్డిని ఎవరు దించుతారో రండి. హరీష్‌రావు మేడిగడ్డ దగ్గర చాప వేసుకొని పడుకున్నాడు. బీఆర్ఎస్ తెర చినిగిపోయింది. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మూసీ దగ్గర పడుకుంటే మంచిది. బీజేపీ నాయకులు మూసీ దగ్గర పడుకుంటా అంటే మేమేమైనా వద్దని అన్నామా.. అడ్డుకుంటున్నామా అని ప్రశ్నించారు. బీజేపీ నాయకులు మనిషికో గ్లాస్ తీసుకెళ్లి మూసీ నీళ్లను తాగాలి" అని మందుల సామెలు ఎద్దేవా చేశారు.

చంద్రబాబు సోదరుడి మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం రేవంత్ రెడ్డి

తీవ్ర అనారోగ్యంతో ఏఐజీ ఆసుపత్రిలో చేరిన రామ్మూర్తినాయుడు

గుండెపోటుకు గురైన వైనం

తాము చేసిన ప్రయత్నాలు ఫలించలేదన్న ఏఐజీ ఆసుపత్రి వర్గాలు

రామ్మూర్తినాయుడు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన రేవంత్ రెడ్డి

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సోదరుడు నారా రామ్మూర్తినాయుడు ఈ మధ్యాహ్నం కన్నుమూసిన సంగతి తెలిసిందే. తీవ్ర అనారోగ్యంతో హైదరాబాదులోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన గుండెపోటుకు గురయ్యారు. రామ్మూర్తినాయుడ్ని బతికించేందుకు వైద్యులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదని, ఆయన తుదిశ్వాస విడిచారని ఏఐజీ వర్గాలు ప్రకటన విడుదల చేశాయి. రామ్మూర్తినాయుడి మృతిపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఏపీ సీఎం చంద్రబాబు సోదరుడు, మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తినాయుడి మృతి దిగ్భ్రాంతికరం అని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు. రామ్మూర్తినాయుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్టు రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు.

సంపాదకీయం

ప్రతి రూపాయికి రెండున్నర రూపాయిలు

ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) ప్రపంచంలోని సుప్రసిద్ధ అంతరిక్ష సంస్థల్లో ఒకటి. ఇస్రో స్పేస్ ఏజెన్సీలో పెట్టుబడి పెట్టిన డబ్బు సమాజానికి మేలు చేసిందా లేదా అనే అంశంపై భారత అంతరిక్ష సంస్థ ఇటీవల జరిపిన అధ్యయనంలో ఆ సంస్థ ఖర్చు చేసే ప్రతి రూపాయికి రూ. 2.5 రాబడి వస్తుందని ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ తెలిపారు. అంతరిక్షయానం చేసే దేశాల మధ్య ఆధిపత్యం కోసం పోటీ పడడం కంటే దేశానికి సేవ చేయడమే ఇస్రో లక్ష్యమని స్పష్టం చేశారు. "చంద్రునిపైకి వెళ్లడం ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. మేము నిధుల కోసం ప్రభుత్వంపై మాత్రమే ఆధారపడలేం. మనం వ్యాపార అవకాశాలను సృష్టించుకోవాలి" అని ఆయన అన్నారు.కర్ణాటక ప్రభుత్వంలోని సాంఘిక సంక్షేమ శాఖ డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఈ డైలాగ్ సెషన్‌ను నిర్వహించాయి. 'ఇస్రో లక్ష్యం దేశానికి సేవ చేయడమే తప్ప అంతరిక్ష రంగంలో ఆధిపత్య పోరులో చేరడం కాదు. ఇస్రోకు ఏది చేయాలన్నా స్వేచ్ఛ కావాలి. స్పేస్ టెక్నాలజీలో వ్యాపార అవకాశాల కోసం పర్యావరణ వ్యవస్థను రూపొందించడం ద్వారా స్వాతంత్ర్యం సాధించవచ్చని ఆయన అన్నారు. చంద్రునికి సంబంధించిన మిషన్లు చాలా ఖరీదైనవని ఇస్రో చైర్మన్ అన్నారు. అటువంటి పరిస్థితిలో, ఇస్రోకు నిధుల కోసం ప్రభుత్వంపై మాత్రమే ఆధారపడలేమన్నారు.ఇస్రోలకు వ్యాపార అవకాశాలను కల్పించాలని సోమనాథ్ అన్నారు. మీరు దీన్ని కొనసాగించాలనుకుంటే, మీరు ఇస్రో ఉపయోగాన్ని నిరూపించుకోవాలి. లేకుంటే మనం ఏదైనా పని చేసినప్పుడు దానిని ఆపమని ప్రభుత్వం కోరుతుందన్నారు. దీనికి సంబంధించి ఇస్రో కేవలం స్పేస్ వర్క్ కంటే చాలా ఎక్కువ చేస్తుందన్నారు. ప్రస్తుతం మత్స్యకారులకు సలహాలు ఇస్తున్నామని చెప్పారు. మత్స్యకారులకు తమ చేపలు ఎక్కడ దొరుకుతాయో కూడా మేము సలహా ఇస్తున్నామన్నారు. దీంతో మత్స్యకారులు తమ పడవలకు అవసరమైన డీజిల్‌ను చాలా వరకు ఆదా చేసుకోవచ్చని తెలిపారు. 2014 నుంచి 2024 మధ్య ఈ పదేళ్లలో అంతరిక్ష రంగం దేశ జీడీపీకి 60 బిలియన్ డాలర్లు సమకూర్చిందని నివేదిక వెల్లడించింది. ఈ రంగంలో వెచ్చించే ప్రతి డాలర్‌కు 2.54 డాలర్ల ఆదాయం వస్తోందని తెలిపింది. 2023 నాటికి భారత అంతరిక్ష రంగం ఆదాయం 6.3 బిలియన్ డాలర్లకు చేరి.. ప్రపంచంలో ఎనిమిదో అతిపెద్ద స్పేస్ ఎకానమిగా నిలిచింది.ఈ ఏడాదిలోని 96,000 ఉద్యోగాలతో సహా 4.7 మిలియన్ ఉద్యోగాలను సృష్టించింది. 2024 నాటికి భారత అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ విలువ సుమారు రూ. 6,700 కోట్లు (8.4 బిలియన్ డాలర్లు), గ్లోబల్ స్పేస్ ఎకానమీలో ఇది 2%-3% వాటా. ఇది 2025 నాటికి 6% వృద్ధి సాధించి 13 బిలియన్ డాలర్లకు చేరుకుంటుంది. వచ్చే దశాబ్దం నాటికి ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 10% వాటాను స్వాధీనం చేసుకోవాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుంది.ఇస్రో ఏర్పడినప్పటి నుంచి గత 55 ఏళ్లలో ఇప్పటి వరకు పెట్టిన మొత్తం పెట్టుబడి అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా ఒక్క సంవత్సరం బడ్జెట్ కంటే తక్కువ. ఇస్రో ప్రస్తుత వార్షిక బడ్జెట్ సుమారు 1.6 బిలియన్ డాలర్లు కాగా... నాసా ప్రస్తుత వార్షిక బడ్జెట్ 25 బిలియన్ డాలర్లు. ఇది అంతరిక్షంపై భారత్ చేస్తున్న వ్యయం కంటే దాదాపు 15.5 రెట్లు అధికం. భారతదేశంలో ప్రస్తుతం 400 ప్రైవేట్ స్పేస్ కంపెనీలు ఉన్నాయి. 2020లో ఇది కేవలం 54 మాత్రమేఇస్రో అంచాన ప్రకారం గతేడాది డిసెంబరు 31 వరకు ప్రయివేట్, విద్యా సంస్థలకు చెందిన వాటితో కలిసి 127 ఉపగ్రహాలను నింగిలోకి పంపిది. అలాగే, 97 రాకెట్లను ప్రయోగించి, 432 విదేశీ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి చేర్చించింది. నివేదిక ప్రకారం.. ఇస్రో ఉపగ్రహ ఆధారిత వాతావరణ అంచనాల ద్వారా రోజూ 8 లక్షల మత్స్యకారులు, 140 కోట్ల మంది భారతీయులు ప్రయోజనం పొందుతున్నారు. 25 సెంటీమీటర్ల రిజల్యూషన్‌తో భారత్‌కు చెందిన గూఢచారి ఉపగ్రహాలు ప్రపంచంలోనే అత్యుత్తమమైనవి.ఇతర గ్రహాలపై అన్వేషణ, పరిశోధనల్లోనూ భారత్ ముందుంది. చంద్రుడి, అంగారకుడి కక్ష్యలకు తొలి ప్రయత్నాల్లోనే గుర్తించి భారత్ చరిత్ర సృష్టించింది. చంద్రయాన్-3 ద్వారా చంద్రుడి దక్షిణ ధ్రువంపై విజయవంతంగా దిగిన ఇస్రో.. ప్రస్తుతం ఆదిత్య ఒ-1 ఉపగ్రహం ద్వారా సూర్యుని 24లీ7 అధ్యయనం చేస్తోంది. భారతదేశ అంతరిక్ష కార్యక్రమం యొక్క ప్రయోజనాలను అంచనా వేసే యూరోపియన్ స్పేస్ కన్సల్టెన్సీ నోవాస్పేస్ సహకారంతో ఇస్రో రూపొందించిన భారతీయ అంతరిక్ష కార్యక్రమాన్ని సోషియో-ఎకనామిక్ ఇంపాక్ట్ అనాలిసిస్‌ను సోమనాథ్ ప్రస్తావించారు. అయితే, డాలర్ల పరంగా అంతరిక్ష రంగం పొందుతున్న రాబడుల గురించి నివేదిక పేర్కొంది. భారత్ ఇటీవల అంతరిక్ష ప్రయోగాల కోసం రూ. 22.7 వేల కోట్ల బడ్జెట్‌తో భారీ ప్రణాళికను ప్రకటించింది. దీనిలో చంద్రుడిపై జరిగే ప్రయోగంలో తదుపరి దశ, శుక్రుడి అధ్యయనానికి ఆర్బిటర్‌ను పంపడం, భారతీయ అంతరిక్ష కేంద్రం మొదటి భాగాన్ని నిర్మించడం, ఉపగ్రహాలను ప్రయోగించడానికి పునర్వినియోగ రాకెట్‌ను అభివృద్ధి చేయడం వంటివి ఉన్నాయి.అంతరిక్ష ప్రాజెక్టుల కోసం ఒక్కసారి భారత్ కేటాయించిన అతి పెద్ద బడ్జెట్ ఇదే. కానీ, ఈ మిషన్లను పరిశీలిస్తే బడ్జెట్ చాలా తక్కువగా ఉన్నట్లు అనిపిస్తుంది. ఇవన్నీ జరిగితే ఇతర దేశాలతో పోల్చినప్పుడు మరోసారి తక్కువ బడ్జెట్‌లో అద్భుతమైన ఫలితాలను సాధించిన భారతీయ స్పేస్ ప్రోగ్రామ్‌గా ఇది నిలుస్తుంది.అంతరిక్ష యాత్రలను భారత్ తక్కువ ఖర్చుతో నిర్వహిస్తుండటంపై ప్రపంచవ్యాప్తంగా నిపుణులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) మంగళ్‌యాన్ ప్రాజెక్టును కేవలం రూ. 622 కోట్ల ఖర్చుతో చేయగలిగింది.గత సంవత్సరం చంద్రయాన్-3 కోసం దాదాపు రూ. 630 కోట్లు ఖర్చు చేసింది. అప్పట్లో గ్రావిటీ అనే హాలీవుడ్ సినిమాకు ఇంతకన్నా ఎక్కువ బడ్జెట్ (రూ. 841 కోట్లు) పెట్టినట్లు ప్రచారం జరిగింది.నాసా తయారు చేసిన మావెన్ ఆర్బిటర్ ఖరీదు సుమారు రూ. 4,800 కోట్లు. చంద్రయాన్-3 సక్సెస్‌ఫుల్ ల్యాండింగ్‌కు ముందు, క్రాష్ అయిన రష్యా లూనా-25 మిషన్ ఖర్చు దాదాపు రూ. 1,118 కోట్లు.భారత్ చాలా తక్కువ ఖర్చుతోనే ఎంతో విలువైన వర్క్ చేస్తోందని శాస్త్రవేత్తలు అంటున్నారు. చంద్రునిపై నీటి జాడల కోసం చంద్రయాన్-1 చేపట్టగా, అంగారకుడి వాతావరణంలో మీథేన్‌ను మంగళ్‌యాన్ అధ్యయనం చేసింది. ఇక చంద్రయాన్-3 పంపిన చిత్రాలను, డేటాను అంతరిక్ష పరిశోధకులు నిశితంగా పరిశీలిస్తున్నారు.

నరకానికి దారులు మన రోడ్డు మార్గాలు

రోడ్డు ప్రయాణాలు ప్రమాదకరంగా, ప్రాణాంతకంగా మారుతూ మృత్యుఘంటికలు మోగిస్తున్నాయి. బయటకు వెళితే ఇంటికి సురక్షితంగా చేరతామనే గ్యారంటీ ఉండడం లేదు. మనం ఏ తప్పు చేయకపోయినా ఎదుటి వారి నిర్లక్ష్యం మన ప్రాణాలను హరిస్తున్నది. రోడ్డు ప్రమాదాల గూర్చి వార్తల్లో వినని లేదా పత్రికల్లో చదవని రోజు లేదంటే అతిశయోక్తి లేదు. రోడ్డు ప్రయాణాలు నరకానికి నకళ్లుగా మారుతున్నాయి. వాహన/రోడ్డు యూజర్స్ రద్దీ, ట్రాఫిక్ నిబంధనలను తుంగలో తొక్కడం, అతి వేగంగా నడపడం, రోడ్లపై సైన్ బోర్డులు/స్పీడ్ బ్రేకర్స్ లేకపోవడం, ట్రాఫిక్ పోలీసుల కొరత, గుంతలతో కూడిన వంకరటింకర రోడ్లు, వాహన చోదకుల నిర్లక్ష్యపు పోకడలు, వాహనాల అధ్వాన్న దుస్థితులు రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోవడం, తీవ్రంగా గాయపడడం, శాశ్వతంగా అంగవైకల్యం రావడం అత్యంత బాధాకరం, ఆక్షేపణీయం.

రోడ్డు ప్రమాదాల పట్ల అవగాహన: రోడ్డు ప్రమాద బాధితుల జ్ఞాపకార్థం "రోడ్‌పీస్" అనే స్వచ్ఛంద సంస్థ 1993లో ప్రారంభించిన "ప్రపంచ రోడ్డు ప్రమాద బాధితుల జ్ఞాపకార్థ దినం లేదా వరల్డ్ రోడ్ ట్రాఫిక్ విక్టిమ్స్ రిమెంబరెన్స్ డే" వేదికను 2005లో ఐరాస కూడా తీర్మానించడంతో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చర్చించడం, బాధితులు వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేయడం, ప్రాణాలు కోల్పోయిన అభాగ్యులకు నివాళులు అర్పించడం, ప్రభుత్వాలు/స్వచ్ఛంద సంస్థలకు చేయూత/సూచనలు ఇవ్వడం లాంటి కారణాలను చర్చించడానికి, అవగాహన కల్పించడానికి ఉద్దేశించబడింది. ఐరాస అంచనాల ప్రకారం 2018లో ప్రపంచవ్యాప్తంగా 1.35 మిలియన్ల ప్రజలు రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారని, వీరిలో 5 - 29 ఏండ్ల పిల్లలు/యువత అధికంగా ఉన్నారని తేలింది. పాదచారులు, సైకిల్/బైక్/ ఆటోల్లో ప్రయాణించే వారు అధిక శాతం రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా 2020 వరకు రోడ్డు ప్రమాదాలను 50 శాతం వరకు తగ్గించాలని నిర్ణయం తీసుకున్నప్పటికీ ఆ లక్ష్యాలను నాటికి చేరడంలో విఫలం కావడం శోచనీయం. 2021-30 దశాబ్దాన్ని "గ్లోబల్ ప్లాన్ ఫర్ జి డికేడ్ ఆఫ్ ఆక్షన్ ఫర్ రోడ్ యూజర్స్"గా కూడా ప్రకటించడం గమనార్హం.

భారతంలో రోడ్డు ప్రమాదాల దుస్థితి: రోడ్డు ప్రమాదాలు అభివృద్ధి చెందుతున్న భారత్ లాంటి దేశాల్లో అధికంగా నమోదు అవుతున్నాయి. దేశవ్యాప్తంగా 2022లో రోడ్డు ప్రమాదాల్లో 74 వేల మంది స్త్రీలు, 355 వేల మంది పురుషులు ప్రాణాలు కోల్పోవడం జరిగింది. మన దేశంలో సగటున రోజుకు 1,264 రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, అందులో 462 మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలుస్తున్నది. ప్రతి గంటకు 53 ప్రమాదాలు, 19 మరణాలు నమోదు అవుతున్నాయి. ప్రపంచ వాహనాల్లో ఒక శాతం వాహనాలను వినియోగిస్తున్న భారతంలో రోడ్డు ప్రమాదాల్లో మాత్రం 6 శాతం నమోదు అవుతున్నాయి. దాదాపు 70 శాతం రోడ్డు ప్రమాద బాధితులు యువకులే కావడం బాధాకరం. గత దశాబ్దంలో 15.3 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు విడిచారు. 2023లో 1.7 లక్షల మంది చనిపోగా, 4.63 లక్షలు గాయపడ్డారు. ఒక్క ఏపీలోని సగటున నెలకు 1,600 ప్రమాదాలు నమోదు కాగా 680 మంది ప్రాణాలు కోల్పోతున్నారని అధికారిక గణాంకాలు తెలుపుతున్నాయి. రోడ్డు ప్రమాదాలను తగ్గించే మార్గాలు: ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, సురక్షితంగా డ్రైవింగ్ చేయడం, డ్రైవర్లు మద్యానికి/డ్రగ్స్‌కు దూరంగా ఉండడం, వేగాన్ని అందులో ఉంచడం, ప్రమాదకర మలుపుల వద్ద జాగ్రత్తగా ప్రవర్తించడం, ప్రతికూల వాతావరణంలో నెమ్మదిగా నడపడం, వాహనాలను కండీషన్లో ఉంచడం, మౌళిక వసతులను కల్పించడం, ఆధునిక టెక్నాలజీని వినియోగించడం, రోడ్డు సెఫ్టీని ప్రచారం చేయడం, నిబంధనలు ఉల్లంఘించిన వారితో కఠినంగా వ్యవహరించడం, రోడ్డు నిబంధనలను తెలుసు కోవడం, ప్రజారవాణాలను బలోపేతం చేయడం, అవసరమైన చోట సైన్ బోర్డులు ఏర్పాటు చేయడం, నిరంతర నిఘా ఏర్పాటు చేయడం, సీటు బెల్టులు/హెల్మెట్లు విధిగా వాడడం, రాత్రి డ్రైవింగ్‌ను తగ్గించడం, ప్యాసెంజర్లను పరిమితులకు లోబడి తీసుకోవడం, డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవడం లాంటి చర్యలు రోడ్డు ప్రమాదాలను తగ్గిస్తాయి. వేగం కన్న ప్రాణం మిన్న, స్పీడ్ త్రిల్స్ బట్ కిల్స్ అనే నినాదాలకు కట్టుబడి సురక్షిత ప్రయాణంతో విలువైన ప్రాణాలను కాపాడుకుందాం. ప్రయాణం ప్రమోదదాయకం కావాలే కాని ప్రాణాంతకం కారాదు. ప్రయాణం గంటలు, నిమిషాలే, కాని జీవితం నిండు నూరేళ్లు. క్షణ కాలపు మన నిర్లక్ష్యం నూరేళ్ల జీవితాన్ని బుగ్గిపాలు చేస్తుంది. రోడ్డుపై నడిచినా, వాహనం నడిపినా మన జాగ్రత్తల్లో మనం ఉంటూ అందరం సురక్షితంగా ఇంటికి చేరుదాం, విలువైన జీవితాలను సుసంపన్నం చేసుకుందాం.

ఈ సవరణ బిల్లు.. వక్ఫ్ ఆస్తులు దుర్వినియోగపరచడానికేనా?

2014లో కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముస్లిం మైనార్టీ వర్గాలలో అభద్రతా భావం పెరిగింది. ఆ సర్కార్ వచ్చినప్పటి నుంచి భారతదేశంలోని అతిపెద్ద మైనారిటీ సమూహమైన ముస్లింలకు సంబంధించిన అనేక అంశాల పట్ల దూకుడుగా ప్రవర్తించడం మొదలెట్టింది. ముస్లింల చట్టాల సవరణ, కొత్త చట్టాల పేరుతో భయాందోళనలకు గురి చేసే పరిస్థితులు ఆ సమాజాన్ని తీవ్ర ఆందోళనకు కలవరానికి గురి చేస్తున్నాయి. ఇప్పటికే యావత్ ముస్లిం సమాజాన్ని ఇబ్బంది పెట్టే సీఏఏ లాంటి చట్టాలు చేసింది. ఇప్పుడు ముస్లింల ఆచార వ్యవహారాలు, సంస్కృతిపై దాడి సైతం మొదలు పెట్టింది. ఈ నేపథ్యంలోనే ఉమ్మడి పౌరస్మృతిని బీజేపీ తెర మీదకు తీసుకువచ్చింది. రెండో విడత అసెంబ్లీ ఎన్ని కలు జరగనున్న జార?ండ్‌లో ప్రచారం సందర్భంగా ఉమ్మడి పౌరస్మృతి అమలు చేసి తీరుతామని ఇప్ప టికే కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా ప్రకటించారు. ఉమ్మడి పౌరస్మృతి అనేది చాలా సున్నితమైన అంశం. దీనిపై ఏమాత్రం తొందరపాటు పనికిరాదు. దేశంలోని అన్ని రాజకీయ పార్టీలతో ముందుగా సంప్రదింపులు జరపాలి. ఏకాభిప్రాయం వచ్చాకే యూనిఫామ్ సివిల్ కోడ్‌పై నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది. అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్న తరు ణంలో ఇంత హడావిడిగా ఉమ్మడి పౌరస్మృతిపై బీజేపీ అగ్రనేతలు ప్రకటన చేయాల్సిన అవసరం ఏమిటో..? ఇవన్నీ చాలవన్నట్టు ఇటీవల వక్ఫ్ ఆస్తులపై కేంద్రంలోని బీజేపీ సర్కార్ కన్నేసింది. వక్ఫ్ ఆస్తులను నెగటివ్ షేడ్‌లో చూపించడానికి ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం చేయాల్సిందంతా చేసింది. వాస్తవానికి వక్ఫ్ ఆస్తులు అంటే ఏ ఒక్కరి వ్యక్తిగత ఆస్తులు కావు. యావత్ ముస్లిం సమాజానికి సంబంధించిన ఆస్తులు. ఈ ఆస్తులను సంరక్షించడానికి ఓ చట్టం ఉంది. అదే వక్ఫ్ చట్టం.మనదేశంలో కొన్ని దశాబ్దాల నుంచి ఈ చట్టం అమలులో ఉంది. ముస్లిం సమాజం మేలు కోసం గతంలో ముస్లిం చక్రవర్తులు, నవాబులు దానం ఇచ్చిన భూములు అవి. ఈ భూములపై వచ్చే ఆదాయాన్ని దర్గాల నిర్వహణతో సహా ముస్లింల ధార్మిక కార్యక్రమాలకు ఉపయోగించాల్సి ఉంటుం ది. వ్యక్తిగతంగా ఏ ముస్లిం ప్రముఖుడికో ధారాదాత్తం చేసే అవకాశాలు వక్ఫ్ చట్టంలో ఏ మాత్రం ఉండవు. నూటికి నూరు శాతం ముస్లిం సమూహ ప్రయోజనాలే లక్ష్యంగా ఉంటాయి. ఇంతటి పటిష్టమైన వక్ఫ్ చట్టంలో ఇటీవల కీలక మార్పులు తీసుకువచ్చే దిశగా ఓ సవరణ బిల్లును వక్ఫ్ చట్టం సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం అకస్మాత్తుగా లోక్‌సభలో కేంద్రమంత్రి కిరణ్ రిజిజు ప్రవేశపెట్టారు. ఇంతటి కీలకమైన సవరణ బిల్లును సభలో ప్రవేశపెట్టే ముందు సభ్యులకు ముందస్తు సమా చారం ఇవ్వాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై లేదా? ఈ బాధ్యతను కూడా పట్టించుకోలేదు కేంద్ర ప్రభుత్వం. ముస్లిం సమాజానికి చెందిన ఆర్థిక మూలాలను దెబ్బతీసే కుట్ర ఈ సవరణ బిల్లులో దాగి ఉంది. ఈ చట్టం సవరణ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందితే పర్యవసానాలు దారుణంగా ఉంటాయి. అందుకే వక్ఫ్ చట్టం సవరణ బిల్లును రాజ్యాంగంపై దాడిగానే భావించాలి. నిధులు లేక ముస్లిం ధార్మిక సంస్థలు తమ రోజువారీ కార్యక్రమాలు కూడా నిర్వహించుకోలేకపోతాయి. దేశంలోని దర్గాలతో పాటు ముఖ్యమైన జాన్ పహాడ్, అజ్మీర్ వంటి పేరొందిన దర్గాలు కూడా బిచ్చమెత్తుకునే పరిస్థితులు ఉత్పన్నమవుతాయి. ఒకవైపు హిందూత్వ అజెండాతో ముస్లిం లపై రాజకీయంగా దాడి చేస్తున్న కేంద్ర ప్రభుత్వం మరోవైపు దర్గాల నిర్వహణకు ఉపయోగపడే ఇనాం భూములను లాక్కోవడానికి పకడ్బందీ వ్యూహం వేసిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వక్ఫ్ బోర్డు అనేది మౌలికంగా ముస్లింలకు సంబంధించిన అంశం. అయితే ఈ వక్ఫ్ బోర్డుల్లో ముస్లిమేత రులను సభ్యులుగా చేర్చేలా తాజా చట్టంలో నిబంధనలు రూపొందించారు. ముస్లింల ధార్మిక సంస్థల పర్యవేక్షణను చూడాల్సిన వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరులకు చోటు కల్పించడం ఏ విధంగా సమంజసమో బీజేపీ నాయకత్వం, కేంద్రం వివరించాలి. అన్యమతస్తుల ఆస్తులకు సంబంధించిన విషయాల్లో హైందవులను భాగస్వామ్యులను చేయడం అంటే వారి హక్కులను కాలరాయడమే అంటున్నారు సామాజిక వేత్తలు. వక్ఫ్ సవరణ బిల్లు, 2024లోని నోట్ 1, క్లాజ్ 9,11 ప్రకారం ప్రతి వక్ఫ్ బోర్డులో ఇద్దరు ముస్లిమేతర సభ్యులను తప్పనిసరిగా చేర్చాలని వాదించడం మత స్వేచ్ఛ హక్కును తీవ్రంగా ఉల్లంఘించడం కాదా? 1995 వక్ఫ్ చట్టం భారతదేశంలో వక్ఫ్ ఆస్తులకు సంబంధించిన వివాదాలను పరిష్కరించేందుకు, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయాలని నిర్దేశించింది. వక్ఫ్ ఆస్తి హోదాపై వివాదం తలెత్తిన సందర్భంలో, 1995 చట్టంలోని సెక్షన్ 7(1) ట్రిబ్యునల్ తీర్పు అంతి మంగా ఉంటుందని తెలిపింది. కానీ ఇప్పుడు ఈ చట్టానికి సవరణలు తెచ్చి పూర్తిగా ముస్లిం సమాజం మత స్వేచ్ఛ హక్కు హరించివేస్తుందని అందులో భాగంగానే ఎన్డీయే ప్రభుత్వం ఈ దుర్మార్గానికి తలపెడుతోందని భావించవచ్చా? వలసరాజ్యాల యుగంలో, బ్రిటీష్ వారు హిందూ-ముస్లిం ఉపకార వేతనాల కోసం మొదట్లో హ్యాండ్-ఆఫ్ విధానాన్ని అవలంబించారు. వక్ఫ్ హోదా వలస రాజ్యాల కాలం నుంచి స్వతంత్ర భారతదేశానికి మారింది. భారత జాతీయ కాంగ్రెస్ ప్రభుత్వం 1932లోని ముసల్మాన్ వక్ఫ్ చట్టాన్ని రద్దు చేసింది. ఈ నేపథ్యంలో వక్ఫ్ బోర్డుల సాధికారత లక్ష్యంతో 1954లో వక్ఫ్ చట్టాన్ని ప్రవేశపెట్టింది అప్పటి కేంద్ర ప్రభుత్వం. ఆ తర్వాత 1995 అలాగే 2013లో వక్ఫ్ చట్టాన్ని సవరించారు. అయితే, వక్ఫ్ విషయంలో, ఆ ఆస్తుల నుంచి ఎవరు ప్రయోజనం పొందారన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ఇది పేద ముస్లిం సమాజాల అవసరాలను సమగ్రంగా నెరవేరుస్తుందా? ఇది ముస్లిం సమాజంలోని అణగారిన యువకులకు నాణ్యమైన విద్యను అందజేస్తుందా? ఆర్థికంగా వెనుకబడిన ముస్లింలకు సరైన ఆరోగ్య సంరక్షణ, మసీదులు శ్మశాన వాటికలను సులభతరం చేస్తుందా? లాంటి ఎన్నో ప్రశ్నలు తెరమీదకు వచ్చాయి. అయితే వాస్తవానికి వక్ఫ్ ఆస్తులు ముస్లిం సమాజం అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాయి, మసీదులు, మదర్సాలు, విద్యాసంస్థలు, శ్మశాన వాటికలు, ఆరోగ్య సంరక్షణ సౌకర్యాల స్థాపనకు దోహదపడ్డాయి. ఇది ఎవరూ కాదనలేని సత్యం. ఇలా ముస్లింల ప్రయోజనాలకు ఉపయోగపడాల్సిన ఆస్తులను దుర్వినియోగపరచడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం సవరణ చట్టం తీసుకొస్తున్నప్పుడు రాజ్యాంగ పరిరక్షణ కోరుకునే శక్తులన్నీ ఏకం కావాల్సి ఉంది. భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు ఉద్యమించాల్సిన అవసరం ఉంది.

భగవత్ స్వరూపం... ఉసిరి

హిందూ దేశంలో ఏటా జరుపుకునే పబ్బాలలో, పండగలలో ఒక్కొక్కనాడు ఒక్కో వృక్ష పూజ ఆచరణలో ఉంది. బిల్వపత్రం, శమీ వృక్షం, ఆమ్ర పుష్పం, అలాగే అమలక ఫల వినియోగం చేయడం సాంప్రదాయ సిద్ధంగా వస్తున్నది. కార్తీకం నుండి చైత్రం వరకు ఆరు మాసాలలో అమలకిని పచ్చిదానిని ఏదో విధంగా వాడాలని పెద్దల నిర్దేశం. ఏడాదిలో వచ్చే ఏకాదశులు విష్ణువు చర్యలను బట్టి శయనైకాదశి, పరివర్తనైకాదశి, ప్రబోధిన్యేకాదశి, వ్రత నియమాలను బట్టి నిర్జలైకాదశి, ఫలైకాదశి, వీర పూజనాన్ని బట్టి భీష్మైకాదశి, ఇంద్రికాదశి ఏర్పడగా, ఒక "పండు" (ఉసిరిక)తో సంబంధించి ఏర్పడింది ఒక్క అమలకి ఏకాదశి మాత్రమే. స్మృతి కౌస్తుభం, కృత్యసార సము చ్చయం, తిథితత్వం మున్నగు గ్రంథాలు కార్తీక మాసంలో అమలకి వృక్ష మూలాన ఉసిరిక కాయలతో, ఉసిరిక పత్రితో దైవారాధన చేయాలని, తులసితో పాటు కాయతో ఉసిరిక కొమ్మను పూజించాలని, ఉసిరిక చెట్టు నీడన అన్నం వండాలని, ఉసిరిక పండ్లు కలిపిన నీటితో స్నానం చేయాలని, పూర్ణిమ నాడు ఉసిరిక ఫల దానం చేయాలని, శిరస్సు, ముఖం, హస్తం, దేహమందు ఉసిరిక పండు ధరించాలని వివరిస్తున్నాయి. ఉసిరిక చెట్టు నీడ సోకే కొలనులో స్నానం చేయాలని, ఉసిరిక మాని కింద అరుగు మీద ఆవాసం, పూజ, భోజనం చేయాలని పెద్దల ఉవాచ. అలాగే ఫాల్గుణ మాసంలో మళ్ళీ ఉసిరిక వినియోగం ఉంది. "అమలకే వృక్షే జనార్ధనః అని అమదేర్ జ్యోతిషి మున్నగు గ్రంథాలు పేర్కొంటు న్నాయి. అమలక వృక్షం జనార్ధన స్వరూపమని, దాని కింద ఏకాదశి వ్రతాన్ని ఆచరించాలని ఫాల్గుణ శుక్ల ద్వాదశి నాడు అమలకీ వ్రతం చేస్తారని చతుర్వర్గ చింతామణి తెలుపుతున్నది. సంస్కృతంలో అమలకానికి గల పర్యాయ అమలకం గుణమును ధరించునదిబీ పదాలు... రాత్రి దాది వంటిదిబీ వయస్థ - వయస్సున నిలుపునది, ఫలరవ సారవంత మైనది. అమృత అమృతం వంటిది. శీతఫలి- శీతవీర్యము కలది. ప్రాణమును నిలుపునది కనుక ఉసిరికాయ అను నది సార్థక నామమని కొందరి భావన. ఒక పేద ఇల్లాలు ఉసిరి కాయలు భిక్ష పెట్టగా, ఆది శంకరులు కనకధారా స్తవం చెప్పి బంగారు ఉసిరికాయల వర్షం కురిపించారని చెపుతారు. ఇక వైద్యోపయోగానికి వస్తే..షడ్రసాల్లో ఉప్పు తప్ప మిగతా అన్ని రసాలుదీనిలో ఉన్నాయి. ఇది మహత్తర ఓషధీ గుణం కలది. అమృతా ఫలమనే గ్రంథంలో దాని ఔషధీ గుణాలు, ఫల జాతులు గ్రంథంలో సర్వాంగాల యొక్క వైద్య, పారి శ్రామిక ఉపయోగాలు, వాగ్భటంలో దీని రసాయనిక, కాయకల్పాది చికిత్స ఉప యోగాలు విపులీ కృతమై ఉన్నాయి. "కరతలామల కము" అనేసామెత తెలియని వారుండరు. అనగా అరచేతిలోని ఉసిరికాయ. ప్రాచీన ఆర్యజ్యోతిర్వి ద్వాంసులు ఉసిరి కాయను భూగోళమునకు ఉపమగ చూపించారు.

తెలంగాణ రాష్ట్ర న్యాయవాదులకు వ్యాసరచన పోటీ

అగ్నిధార న్యూస్ మంథని : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) న్యాయ విభాగం చైర్మన్, పొన్నం అశోక్ గౌడ్ నేతృత్వంలో తెలంగాణ వ్యాప్తంగా న్యాయవాదుల కోసం వ్యాసరచన పోటీ నిర్వహిస్తున్నారు.న్యాయ సమాజాన్ని కలుపునకు ఉద్దేశించిన ఈ పోటీకి ప్రస్తుత కాలంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి ఆవశ్యకత అయిన రాజ్యాంగం అనే ముఖ్యమైన అంశం నిర్ణయించబడింది.ఈ పోటీ తెలంగాణలోని అన్ని బార్ అసోసియేషన్ న్యాయవాదులకు ఓపెన్‌గా ఉంటుందని వారు ప్రస్తుత పరిస్థితుల్లో భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యాన్ని రక్షించడంలో ఎంత ముఖ్యమైన పాత్ర పోషిస్తుందో గురించి తమ అభిప్రాయాలను వ్యక్తపరచవచ్చు.ఈ చర్య టీపీసీసీ న్యాయ విభాగం చేస్తున్న రాజ్యాంగం , దాని ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడంలో భాగంగా నిర్వహించబడిందని వివరాల కోసం లేదా ప్రవేశాలను సమర్పించడానికి, దయచేసి టీపీసీసీ న్యాయ విభాగాన్ని సంప్రదించాలని టిపిసిసి స్టేట్ లీగల్ వైస్ చైర్మన్ చందుపట్ల రమణ కుమార్ రెడ్డి, రాష్ట్ర కన్వినర్ గడమల్ల వరలక్ష్మి, ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో మంథని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హరిబాబు, ఉపాధ్యక్షుడు రగోతం రెడ్డి, న్యాయవాదులు మంథని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలలో వేగవంతంగా సమగ్ర సర్వే.

అగ్నిధార(రామగిరి మండలం): పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలో అన్ని గ్రామాలలో ప్రభుత్వం నిర్దేశించిన సమగ్ర సర్వే వేగవంతం అయింది. ప్రభుత్వము కుల గణన, ఆర్థిక,రాజకీయ ఇతర అంశాలపై సర్వే నిర్వహిస్తుంది. ఈ క్రమంలో రామగిరి మండలంలో 17 గ్రామాలలో సర్వేను 102 మంది ఏనుమ్యూరేటర్లు నిర్వహిస్తున్నారు. ఇంటింటికి వెళ్లి వారి స్థితిగతులను అడిగి తెలుసుకుంటున్నారు. ఎంపీడీఓ బద్రి శైలాజ రాణి,ఎంపీఓ దేవరకొండ ఉమేష్,ఐసీడీఎస్ సూపర వైజర్ లు పల్లె అనిత,పర్కల.శారదా, డిప్యూటీ తహసీల్దార్ రుద్రంబట్ల మానస, మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్, ఆర్.ఐ లు కే. మహేష్,రెవెల్లి నిహారిక, ఐకేపీ ఏపీఎం గొట్టే స్వరూప రాణి,గ్రిడ్ ఏ.ఈ వాసవి,ఉపాధి ఈ.సీ రాసపల్లి లక్ష్మన్ లు ఆయా గ్రామాలలో సర్వే పనులను పరిశీలిస్తున్నారు.

స్థానికులకే అవకాశం ఇవ్వాలి

రామగిరి మండల బీజేవైఎం అధ్యక్షుడు కొండు లక్ష్మణ్.

అగ్నిధార(రామగిరి మండలం): పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సింగరేణిలో పనిచేస్తున్న ఓబీ ప్రైవేట్ కాంట్రాక్టు కంపెనీల్లో స్థానికుల కి సింగరేణి ప్రభావిత ప్రాంతానికి చేసిన ప్రజలకి యువకులకి 70 శాతం ఉద్యోగ అవకాశం ఇవ్వాలని రామగిరి మండల బీజేవైఎం అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ డిమాండ్ చేసారు.ఇక్కడ పని చేస్తున్న కంపెనీలు స్థానికులకి అవకాశం ఇవ్వకుండా వివిధ ప్రాంతాలకి వివిధ రాష్ట్రాలకి చెందిన వారిని తీసుకువచ్చి కంపెనీ లని నడుపుతున్నారని అన్నారు. ఇక్కడ సింగరేణిలో స్థానికుల కి జరుగుతున్న అన్యాయాల గురించి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తామని అన్నారు.ఇప్పటికైనా స్థానికులకి 70 శాతం అవకాశాన్ని కల్పించాలని లేకుంటే పెద్దపల్లి జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి అధ్యక్షతన క్యాంపుల్లో ధర్నాలు చేపడతమని హెచ్చరించారు.

జోనల్ మీట్ సత్తా చాటిన మంథని గురుకుల విద్యార్థులు

– ఓవరాల్ ఛాంపియన్ షిప్ కైవసం చేసుకున్న గురుకుల విద్యార్థులు

అగ్నిధార న్యూస్ మంథని :కాళేశ్వరం జోనల్ మీట్ ఇటీవలే ములుగు జిల్లా జాకారంలో నిర్వహించగా మంథని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల/పాఠశాల కళాశాల (బాలురు) విద్యార్థులు తమ సత్తా చాటి ఏకంగా ఓవరాల్ ఛాంపియన్ షిప్ ను కైవసం చేసుకున్నారు.శనివారం మంథని గురుకుల పాఠశాల కళాశాల ప్రాంగణంలో జోనల్ మీట్ లో సత్తా చాటి బహుమతులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ శ్రీనాథ్ ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా బహుమతులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ శ్రీనాథ్, వైస్ ప్రిన్సిపాల్ సరిత, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ రమేష్, పి డి రమేష్, పి ఈ టి పుష్పలత, తెలంగాణ తేజ ఎడిటర్ మొగురం రమేష్, మంథని పేరెంట్స్ కమిటి చైర్మన్, టి జి పి ఏ తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి ధార మధు, రాష్ట్ర కార్యవర్గసభ్యులు కల్లేపేల్లి సతీష్, టి జి పి ఏ జిల్లా అధ్యక్షులు సిలుముల సంజీవ్, పేరెంట్స్ కమిటి ప్రధానకార్యదర్శి అయిలి ప్రణీత్, ఉపాధ్యక్షులు కన్నూరి సది, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.జాకారం వేదికగా ఈనెల 11 నుండి 14 వరకు నిర్వహించిన పదవ జోనల్ స్థాయి పోటీలలో సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల,మంథని విద్యార్థులు అత్యధికంగా 20 పతకాలతో పాటు అండర్ 19 ఓవరాల్ ఛాంపియన్స్ ట్రోఫీని కైవసం చేసుకున్నారు.అండర్–14 విభాగంలో ఖో ఖో ప్రథమ బహుమతి, చదరంగం విభాగంలో మొదటి బహుమతి,100 మీటర్ విభాగంలో సిల్వర్ మెడల్, అండర్ 17 కబడ్డీ క్రీడలో ద్వితీయ, ఖో ఖో విభాగంలో ద్వితీయ, బాల్ బ్యాడ్మింటన్ విభాగంలో ద్వితీయ, టెన్ని కాయిట్ విభా గంలో ద్వితీయ బహుమతి సాధించారు. అండర్ 19 ఖో ఖో విభాగంలో ప్రథమ బహుమతి, బాల్ బ్యాడ్మింటన్ విభాగంలో ద్వితీయ, కబడ్డీ విభాగంలో ద్వితీయ, చదరంగం విభాగంలో ద్వితీయ, క్యారం విభాగంలో ప్రథమ, 100 మీటర్ విభాగంలో ప్రథమ, 200 మీటర్ల విభాగం, 800 మీటర్ల విభాగం, 800 క్రీడాభి భాగంలో, 1500 మీటర్ల విభాగంలో, 400 మీటర్ల విభాగంలో బహుమతులు కైవసం చేసుకున్నారు.5కె క్రీడా విభాగంలో గోల్డ్ మెడల్, హైజంప్ విభాగంలో సిల్వర్ మెడల్, అండర్ 19 గేమ్స్ ఓవరాల్ ఛాంపియన్షిప్, అండర్ 19 గేమ్స్ అండ్ స్పోర్ట్స్ ఓవరాల్ ఛాంపియన్షిప్ దిగ్విజయంగా కైవసం చేసుకున్నారు.ఈ క్రీడలలో విజయం సాదించి వచ్చిన క్రీడాకారులకు ఘనంగా స్వాగత సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనాథ్ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ... జోనల్ మీట్ లో పాల్గొన్న క్రీడాకారులు, క్రీడా స్ఫూర్తి ని ప్రదర్శించి అత్యధిక పతకాలు కైవసం చేసుకోవడం హర్షించదగ్గ విషయమని, ఈ విజయానికి పాఠశాలలో అందించిన ప్రత్యేక శిక్షణ, ప్రత్యేక డైట్ ఎంతో దోహదపడిందన్నారు. విద్యార్థుల శారీరక , మానసిక ఉల్లాసానికి క్రీడలు అత్యంత ముఖ్యమని, జాతీయ సమైక్యతను విద్యార్థులలో చిన్ననాటి నుండే అలవర్చడం క్రీడలతో సాధ్యమవుతుందని అన్నారు. కావున తమ పాఠశాలలో విద్యతో పాటు క్రీడలకు సముచిత స్థానాన్ని ఇస్తున్నట్లు తెలియజేశారు. ఈ విజయంలో అంతర్భాగమైన పిడి రమేష్ , పి ఈ టి పుష్పలత ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను అభినందించి , గెలుపొందిన క్రీడాకారులను స్ఫూర్తి గా తీసుకొని మరెంతో మంది క్రీడాకారులు తయారవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ కార్యదర్శిలు జంజర్ల శ్రీనివాస్, కల్వల రమేష్, నల్లి సతీష్, సోషల్ వర్కర్లు కుమ్మరి తిరుమల్, జిల్లెల్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మంథని మునిసిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారిపై కలెక్టర్ కు ఫిర్యాదు

అగ్నిధార న్యూస్ మంథని : మంథని మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాడని జిల్లా కలెక్టర్ కు నాయిని సంతోష్ శనివారం ఫిర్యాదు చేశారు. పరిధిలోని టౌన్ ప్లానింగ్ నియమ నిబంధనలకు విరుద్ధంగా అనుమతి లేకుండా అక్రమంగా పెద్ద భవనాలు నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు.వాటిపై గత నెల రోజుల ముందు చర్యలకై టౌన్ ప్లానింగ్ అధికారికి ఫిర్యాదు ఇవ్వగా చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు.టౌన్ ప్లానింగ్ అధికారి మంథని మున్సిపల్ కార్యాలయానికి రాకుండా ఇచ్చిన పిర్యాదుల గురించి పట్టించుకోవడం లేదన్నారు. మంథని పట్టణ పరిధిలోని అక్రమ నిర్మాణాలు చేపట్టవద్దంటూ హైకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ అక్రమ నిర్మాణాలు మాత్రం యథావిధిగా కోనసాగుతున్నాయన్నారు. పేద,మధ్య తరగతి ప్రజలు కట్టుకునే చిన్నపాటి నిర్మాణదారులకు నిబంధనల పేరిట అనేక ఇబ్బందులకు గురి చేసే టౌన్ ప్లానింగ్ అధికారికి ఇలాంటి భవనాల యజమానుల వద్ద డబ్బులు తీస్కొని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు ఆరోపించారు.ఈ విషయాలపైన సమస్యలపైన పిర్యాదు చేయటానికి వెళ్లగా నువ్వెందుకు ఆఫీస్ కు వస్తున్నావని,అక్రమంగా కట్టుకుంటే నీకు ఏమైతుందని అసభ్యకరంగా మాట్లాడుతున్నాడని అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన టౌన్ ప్లానింగ్ అధికారి నవీన్ పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రగతి చక్ర పురస్కారాలు ప్రధానం

ఆర్టీసీ జహీరాబాద్ డిపోను సందర్శించిన రీజినల్ డిప్యూటీ మేనేజర్ జ్యోత్సన.

అగ్నిధారన్యూస్ (సంగారెడ్డి) సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ%శీ% తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ జహీరాబాద్ డిపో లో డిప్యూటీ రీజనల్ మేనేజర్ టి జ్యోత్న్న శనివారం నాడు జహీరాబాద్ డిపోను సందర్శించారు.డిపోలో అక్టోబర్ – నెల లో ఉత్తమ ప్రతిభ కనబరచిన సిబ్బందికి ప్రగతి చక్ర పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం డిపో మేనేజర్ జాకీర్ హుస్సేన్, ఆధ్వర్యంలో నిర్వహించారు. అవార్డు గ్రహీతలకు నగదు పురస్కారాలను ప్రశంసా పత్రాలను అందజేసి శాలువాలతో సన్మానించారు. డిప్యూటీ రీజినల్ మేనేజర్ జ్యోత్న్న మాట్లాడుతూ మన సంస్థకు మరింత మంచి పేరు తీసుకురావాలని మన ఆర్టీసీ సంస్థ లాభాల బాటలో నడవాలని ఆర్టీసీ సిబ్బంది అందరూ కష్టపడి శ్రమించి పనిచేయాలని ఆమె సిబ్బందికి సూచించారు. తదుపరి గ్యారేజ్ ఆవరణలో మొక్కలు నాటారు. తర్వాత డిపోలోని ట్రాఫిక్ గ్యారేజ్ సెక్షన్లు అన్ని విభాగాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. డిపోలోని డ్రైవర్ లందరికీ ఇంధన పొదుపు ఆవశ్యకతను తెలియజేస్తూ డ్రైవర్ లందరికీ ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ జాకీర్ హుస్సేన్ . అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ , గ్యారేజ్ ఇంచార్జ్ తిరుమలేష్ . డిపో సూపర్వైజర్ లు డిపో సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జాతీయస్థాయి సైన్స్ ఫెయిర్ కు జగత్ పల్లి భువనేశ్వరి ఎంపిక

అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం జగత్ పల్లి గ్రామానికి చెందిన విద్యార్థిని భువనేశ్వరి డిసెంబర్ నెలలో హర్యానాలో పంచకుల జాతీయస్థాయి లో జరగబోయే సైన్స్ ఫెయిర్ కు శనివారం ఎన్నికయింది. గత మూడు నెలల కిందట దక్షిణ భారత దేశ సైన్స్ ఫెయిర్ ను విజయవాడలో నిర్వహించారు. జగత్ పల్లి గ్రామానికి చెందిన భువనేశ్వరి అదే గ్రామంలో ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతుంది. ఈ సైన్స్ పేర్ లో కాస్ట్ ఎయిర్ ప్యూరిఫైయర్ పై ప్రదర్శించి తన ప్రతిభను చాటడంతో జాతీయ స్థాయికి ఎంపికైందని, 16 నుండి 21 వరకు జరిగేజాతీయస్థాయి సైన్స్ ఫెయిర్ లో తన ప్రతిభను చాటాలని ,ప్రధానోపా ధ్యాయులుశ్రీని వాసరెడ్డి అన్నారు.ఈ చిన్నారిని ప్రోత్సహించిన గైడ్ టీచర్ జ్యోతిర్మయికి ఉపాధ్యాయ బృందం,గ్రామస్తులుఅభినందించారు అదేవిధంగా జిల్లా విద్యాధికారి గోవిందరాజులు కు కలెక్టరు ఆదర్శ్ సురభి అభినందనలు తెలిపినట్లు డి ఎస్ ఓ శ్రీనివాసులు తెలిపారు.

జాతీయ పత్రికా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపిన మండ్ల దేవన్న నాయుడు

అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :జాతీయ పత్రికా దినోత్సవం నవంబర్ 16వ తేదీన జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా ఉమ్మడి పాలమూరు జిల్లా పాత్రికేయులకు వాల్మీకి సంఘం ఉమ్మడి పాలమూరుజిల్లా కన్వీనర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండ్ల దేవన్న నాయుడు గారు శుభాకాంక్షలు తెలిపారు.ఒక ప్రకటనలో పేర్కొన్నారు . సమాజంలోని ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలను నిష్పక్షపాతంగా సమన్వయం చేస్తూ మంచి చెడులను ఎత్తిచూపి స్వార్థం లేకుండా సమాజ శ్రేయస్సు కోరే పాత్రికేయుల కృషి గణనీయమైందన్నారు. పాత్రికేయుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

భారతీయ సనాతన ధర్మం లో భాగమే గోదావరి హారతి

అగ్నిధార న్యూస్ మంథని : మంథనిలో ప్రతి ఏటా నిర్వహించే గోదావరి హారతి కార్యక్రమం 18వ తేదీ సోమవారం సాయంత్రం నిర్వహించనున్న దృష్ట్యా శనివారం రోజు మంథనిలో ఆహ్వాన సమితి సభ్యులు కరపత్రాలు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన గోదావరి హారతి రాష్ట్ర కో కన్వీనర్ క్యాతం వెంకటరమణ మాట్లాడుతూ....భారతీయ సనాతన ధర్మంలో భాగమే గోదావరి హారతి అని వేద కాలం నుండి నదిని దేవతగా కొలిచే పరంపర భారతీయ సాంస్కృతిక జీవన విధానంలో అంతర్భాగమని అని కొనియాడారు.దురదృష్టవశాత్తు మహమ్మదీయులు,బ్రిటిష్ వాళ్ల కబంధ హస్తాల్లో దేశం బంది అయిన వందల సంవత్సరాలు మన ధార్మిక సాంస్కృతిక జీవన విధానాన్ని విచ్ఛిన్నం చేశారని అన్నారు.సోమవారం సాయంత్రం నిర్వహించే మహా హారతి కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని గోదావరి మాత ఆశీస్సులు పొందగలరని కోరారు.కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో క్యాతం వెంకటరమణతో పాటు ఆహ్వాన సమితి సభ్యులు కొత్త శ్రీనివాస గుప్తా, గర్రెపల్లి వెంకటేశ్వర్లు, మేడగోని రాజమౌళి గౌడ్, పార్వతి టీచర్, రామడుగు మారుతి, నాంపల్లి రమేష్, బోయిని నారాయణ, మాడిశెట్టి సుదర్శన్, బొల్లంపల్లి లక్ష్మణ్, అన్నపూర్ణ, ఉష ,బండారి సునీత తదితరులు పాల్గొన్నారు.

స్పందించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డికి కృతజ్ఞతలు

డాక్టర్ బాలకిష్టయ్య కుమార్తె ఎంగంపల్లి ఉదయ్ శ్రీ

అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీ సత్య సాయి బాబా మందిరంలో డాక్టర్ బాలకృష్ణయ్య శత జయంతి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ముగింపు సమావేశానికి హాజరైన డాక్టర్ బాలకృష్ణయ్య కుమార్తె ఎంగం పల్లి ఉదయ్ శ్రీ మాట్లాడు తాను ఫోన్ చేసిన వెంటనే స్పందించి నేనున్నానమ్మా అని గత సంవత్సరంక్రితం పాడైనటువంటి బాలకృష్ణయ్య విగ్రహాన్ని పునర్నిర్మించి, పూలమాలతో అందంగా రంగులు వేయించినందుకు స్థానిక ఎమ్మెల్యే మెగా రెడ్డికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆమె అన్నారు. శ్రీమతి అంజనీ బాలకృష్ణ మెమోరియల్ ట్రస్ట్ నిర్వహించిన సేవా కార్యక్రమాలు పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని ఎంగం పల్లిఉదయశ్రీ అన్నారు, నాన్నగారి సేవలను గుర్తించి ఆలోపతి, హెూమియోపతి వైద్యులు ఎందరో డా"బాలకృష్ణ ట్రస్టుకు సేవలందిస్తున్నారని మరియు ఈ కార్యక్రమాన్ని నిర్వహణలకు వనపర్తి మున్సిపాలిటీ బృందం చాలా చక్కగా సహాయ సహకారాలు అందించారని వీరందరి సహాయం డాక్టర్ బాలకృష్ణయ్య ప్రజా మనిషి అనడానికి నిదర్శనమని ఆమె అన్నారు.

పట్టణంలోని పలు వివాహ వేడుకలలో పాల్గొన్న మాజీ మంత్రి

అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డిఈరోజు పలువురు బి.ఆర్.ఎస్ నాయకుల,ప్రముఖుల వివాహ వేడుకలలో పాల్గొన్నారు. చీర్లచంద్రయ్య కుమార్తె,కుర్వ.శ్రీను కుమార్తె,ఆర్. ఐ మధు కుమార్తె,పటేల్.సురేందర్ కుమార్తె,నాగబంది.వెంకటరమణ కుమార్తెల ప్రతానం కార్యక్రమములో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఆయన వెంట గట్టుయాదవ్,పి.రమేష్ గౌడ్,మాణిక్యం, కౌన్సిలర్స్ బండారు,కృష్ణ,నాగన్న యాదవ్, స్టార్,రహీమ్,మహేశ్వర్ రెడ్డి, దేవార్ల, నరసింహ, నందిమల్ల అశోక్,రమేష్,విష్ణు సాగర్,చిట్యాల రాము తదితరులు ఉన్నారు.

సమాచార హక్కు చట్టం కమిటీకి రాజీనామా

అగ్నిధారన్యూస్ హైదరాబాద్ : చంటి ముదిరాజ్ జాతీయ ప్రధాన కార్యదర్శి,సూర స్రవంతి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు,మల్లం వెంకటేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,గుండెల రాయుడు,రాష్ట్ర కార్యదర్శి సాధబోయిన రాజువరంగల్ జిల్లా యూత్ అధ్యక్షులు,అంతటి అజయ్ కుమార్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి,దయ్యాల ప్రణయ్ కుమార్ కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దాదాపు గత రెండు సంవత్సరాలుగా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీలో కొనసాగుతున్నాను. కొన్ని అనివార్య మరియు వ్యక్తిగత కారణాల దృశ్యా మేము సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీని వీడాలని నిర్ణయించుకున్నాను. మా రాజీనామా లేఖను అధ్యక్షులకు పంపినట్టు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీలో మాకు సహకరించిన పెద్దలకు, నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో బత్తుల మహేష్ గౌడ్, బొమ్మరగోని ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ నాయకుల ముందస్తు అరెస్టు

అగ్నిదారన్యూస్ గోదావరిఖని: బాసరలో ట్రిపుల్ ఐటీ విద్యార్థి ని స్వాతిప్రియ ఆత్మహత్య కి నిరసనగా బాసరలో ఏబీవీపీ ధర్నా కి వెళ్తున్నారనే ముందస్తు సమాచారం తో పోలీసులు ఏబీవీపీ పూర్వ విద్యార్థి పరిషత్ నాయకులను ఉదయం 5గంటలకి వారి ఇంటి వద్దకి వెళ్లి అరెస్ట్ చేయడం జరిగింది.అనంతరం నాయకులు మాట్లాడుతూ... బాసర ట్రిపుల్ ఐటీ కాలేజ్ లో గుండాయిజం నడుస్తుందని, అలాగే ప్రైవేట్ సెక్యురిటి గార్డ్ లు ఏబీవీపీ నాయకుల మీద చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రిన్సిపాల్ ని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.అరెస్ట్ చేసిన వారిలో ఆకుల శశి కుమార్,పొలవేన ప్రశాంత్,అయిలవేని అనిల్ కుమార్,కుమార్ గౌడ్ లు ఉన్నారు.

గతంలోగా బస్సులను పునరుద్ధరించండి.

విద్యార్థులను ఉద్యోగులను సకాలంలో చేరవేయండి

పాత కొత్త బస్టాండుల్లో సౌకర్యాలు పునరుద్ధరించాలి

వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చురాం

అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా : గతంలో లాగా కరోనా ముందు నడుస్తున్న అన్ని బస్సులను పునరుద్ధరించాలని, విద్యార్థులను ఉద్యోగులను సకాలంలో వారి విధులకు చేరవేసే విధంగా బస్సులు నడపాలని,పాత బస్టాండ్ను ప్రయాణికులకు వాడుకునే విధంగా సౌకర్యాలు కలిగించాలని కొత్త బస్టాండ్ లో నిర్మించిన స్లోబ్ కాంప్లెక్స్ ను త్వరగా ఉపయోగంలోకి తీసుకురావాలని శనివారం ఆర్టీసీ డిపో మేనేజర్ కు బిజెపి పట్టణ అధ్యక్షులు బచ్చురాం వినతి పత్రం అందజేశారు.

8:20 గంటల నిమిషాలకు వనపర్తి నుండి కల్వరాల కు బయలుదేరే బస్సు పునరుద్ధరణ,జేఎన్టీయూ కాలేజీ దగ్గర బస్ స్టాప్ ఏర్పాటు చేయించడం గురించి, ఉచిత బస్సుల పెంపు గురించి వనపర్తి నుండి మెట్టుపల్లి, దేవజీపల్లె, దొండాయపల్లి, మాదాపురం, బుసిరెడ్డిపల్లి, కల్వరాల వరకు గతంలో కరోనాకు ముందు ఉదయం 8:20 గంటలకు బయలుదేరేది కరోనా అనంతరం ఆ బస్సును రద్దు చేయడం వల్ల ప్రయాణికులు, 50విద్యార్థులు,30 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు సమయానికి విధులకు చేరుకోలేక తీవ్ర ఇబ్బందులా గురిఅవుతున్నారు. కావున గతంలో లాగా తిరిగి ఆ బస్సును పునరుద్దరించాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఇచ్చినట్లుగానే తెలిపారు.పాత బస్టాండ్ అభివృద్ధిలోకి తీసుకురావాలని.వనపర్తి ఆర్టిసి బస్టాండ్ లో నూతన నిర్మించిన ముత్రశాలలను వీలైనంత తొందరగా ప్రారంభోత్సవం చెయ్యాలి.విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేక బస్సు ఏర్పాటు చెయ్యాలి.ప్రయాణికులు వేచి ఉండడానికి బెంచీలు ఏర్పాటుచేయాలి.ప్రయాణికులు తాగడానికి మంచినీటి వసతిని కల్పించాలి.పసిపిల్లల తల్లులకు పాలు ఇవ్వడం కోసం ప్రత్యేక క్యాబిన్ లు ఏర్పాటు చెయ్యాలి. గ్రామిన స్థాయిలో కొన్ని చోట్ల ఒకరిద్దరు మహిళ లు బస్సు కోసం వేచి ఉన్న కూడా బస్సు అపకుండా వెళ్తున్నారుదీని కారణంగా మహిళలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు.జేఎన్టీయూ కాలేజీ దగ్గర బస్ స్టాప్ ఏర్పాటు చేసి అన్నీ నాగర్ కర్నూల్ బస్సులు ఆపాలివనపర్తి డిపో నుండి తిరుపతి కి బస్సు పున ప్రారంభం వెంటనే చేయాలి.ఈ పై సమస్యను వెంటనే పరిష్కరించే విదంగా చూడాలని భారతీయ

జనతా పార్టీ వనపర్తి పట్టణ శాఖ తరపున డిమాండ్ చేశారు. వినతి పత్రం ఇచ్చిన వాటిలో ఆయన వెంట బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కోఆర్డినేటర్ చిత్తారి ప్రభాకర్, వనపర్తి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సుమిత్రమ్మ,కౌన్సిలర్ మంజుల గోపాల్ యాదవ్ ,వనపర్తి కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి జ్ఞానేశ్వర్, వనపర్తి జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ విజయ్ కుమార్, కృష్ణ గౌడ్ ,వనపర్తి బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి మామిళ్ళపల్లి రాయన్న సాగర్,నవీన్ చారి, అరవింద్,వనపర్తి పట్టణ ఉపాధ్యక్షులు పెద్దమారు రాము ,పికిలి వెంకటేష్, బిజెపి పట్టణ కార్యదర్శి కడమంచి శివ, బిజెపి సీనియర్ నాయకులు బోడ్డుపల్లి కొండన్న ,రాములు, %ంఎ% మోర్చా జిల్లా నాయకులు నరసింహ మహిళా జిల్లా మోర్చా ఉపాధ్యక్షురాలు కవిత, బిజెపి నాయకులు రాఘవేందర్,అంజి, వనపర్తి మహిళ మోర్చా పట్టణ అధ్యక్షురాలు కవిత తదితరులు ఉన్నారు.

పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్త్

అగ్నిధారన్యూస్ (గోదావరిఖని /మంచిర్యాల) : ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు రేపు 17 వ తేది (ఆదివారం), 18 వ తేది (సోమవారం) రెండు రోజులు పాటు జరిగే గ్రూప్-త్రీ రాత పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ అన్ని రకాల పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. మంచిర్యాల సబ్ డివిజన్ పరిధిలో 38 సెంటర్లు, బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలో 10 సెంటర్ లు మొత్తం 48 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని మొత్తం 15120 మంది అభ్యర్థులు పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు.ఈ పరీక్షా కేంద్రాల వద్ద ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 8 గంటల వరకు 163 బి.ఎన్.యస్.యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని, మరియు పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దు అని పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ నందు పొందుపరిచిన విధంగా సమయానికి చేరుకోవాలని అన్నారు. అభ్యర్థులు తమవెంట పరీక్షా హాల్ లోకి సెల్ ఫోన్లు, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు, వాలెట్లు,వంటివి తీసుకువెళ్లడానికి అనుమతి ఉండదని చెప్పారు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందే ప్రధాన గేట్ వద్ద తనిఖీలు నిర్వహించే పోలీసు వారికి సహకరించగలరని డీసీపీ పేర్కొన్నారు.

వేడుకకు హాజరైన చల్మెడ....

అగ్నిధార న్యూస్, మేడిపల్లి మండలం, నవంబర్ 16:జగిత్యాల జిల్లామేడిపల్లి మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన గాజుల రాజరెడ్డి-లావణ్యల కూతురు పూజిత హల్దీ వేడుకకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు శనివారం రోజున హాజరయ్యి నూతన వధువును ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వధువుకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు. లక్ష్మీనరసింహారావు వెంట మేడిపల్లి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సత్తిరెడ్డి, దమ్మన్నపేట గ్రామ మాజీ సర్పంచ్ కాచర్ల సురేష్ ,సీనియర్ నాయకులు ,అజిత్ రావు, ఆదిరెడ్డి, రవీందర్ రావు, శ్రావణ్, లక్ష్మీరాజం తదితరులు ఉన్నారు.

కార్పొరేషన్ పారిశుధ్య నిర్వహణ మరింత మెరుగ్గా అమలు చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

కోటి నాలుగు లక్షల రూపాయలతో పారిశుద్ధ్య వాహనాల ప్రారంభం

రామగుండం కార్పొరేషన్ లో నూతన వాహనాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్,ఏం.ఎల్. ఏ.

అగ్ని ధార న్యూస్,(రామగుండం) :రామగుండం కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్య నిర్వహణ మరింత మెరుగ్గా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.

శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో నూతనంగా కొనుగోలు చేసిన పారిశుధ్య వాహనాలు సామాగ్రిని రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రామగుండం కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్య నిర్వహణ మరింత మెరుగ్గా అమలు చేసేందుకు కోటి నాలుగు లక్షల రూపాయలు ఖర్చు చేసి 5 ట్రాలీలతో కూడిన ట్రాక్టర్లు, 8 ఇతర భారీ వాహనాలు, 70 త్రిబుల్ లిట్టర్ బిన్స్, 100 రెండు చక్రాల బారోలను ప్రారంభించుకున్నామని కలెక్టర్ తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో నూతనంగా కొనుగోలు చేసిన చెత్త సేకరణ వాహనాలు, సామాగ్రి వినియోగిస్తూ నగరం పరిధిలో పారిశుధ్య నిర్వహణ పెంచాలని అన్నారు. మన నగరాన్ని పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దుకోవాలని కలెక్టర్ సూచించారు.ార్యక్రమంలో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సిం గ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, రామగుండం కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్య విభాగం బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. రామగుండం నగరం శుద్ధిగా మార్చేందుకు అవసరమైన వాహనాలు ఏర్పాటు చేశామని అన్నారు. గతంలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురైన రామగుండం నగరానికి పూర్వ వైభవం తీసుకువచ్చే దిశగా చర్యలు చేపట్టామని అన్నారు. జిల్లా ఉన్నతాధికారుల సహకారంతో నగరంలో స్పష్టమైన మార్పు తీసుకువస్తామని, ఇందులో ప్రజల భాగస్వామ్యం కూడా చాలా అవసరమని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలని, అధికారులతో సహకరించాలని నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలంటే పారిశుద్ధ్య సిబ్బందితో పాటు మనము మన వంతు పాత్ర పోషించాలని అన్నారు. మన ఇంటిని శుభ్రంగా ఉంచుకునే విధంగా నగరాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని, బయట చెత్త వేయకుండా సంబంధిత సిబ్బందికి మాత్రమే అప్పగించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మేయర్ డాక్టర్ అనిల్ కుమార్, ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో హాజరు కావాలి ఒక్క నిమిషం ఆలస్యమైన అనుమతి లేదు.

గ్రూప్-3 పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు

గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్.

అగ్నిధారన్యూస్ (రామగుండం కమిషనరేట్ గోదావరిఖని): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టి.జి.పి.యస్.సి.) ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్ %-%3 పరీక్షకు పోలీసు శాఖ తరపున్న అన్నిరకాల భద్రత పరమైన ఏర్పాట్లు చేసినట్లు గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు.సబ్ డివిజన్ పరిధి రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జె ఎన్ టి యు హెచ్ యూనివర్సిటీ ఆఫ్ ఇంజనీరింగ్ మంథని. గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో,గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జెడ్ పి హెచ్ ఎస్ గర్ల్స్ గోదావరిఖని అశోక్ నగర్, శ్రీ చైతన్య డిగ్రీ %డ% పీజీ కాలేజ్ గోదావరిఖని, ప్రభుత్వ జూనియర్ కాలేజ్ (గర్ల్స్) గోదావరిఖని, ఎన్టిపిసి పోలీస్ స్టేషన్ పరిధిలోని సెంట్ క్లియర్ స్కూల్ జ్యోతి నగర్ ఎన్టిపిసి, జడ్.పి.హెచ్.ఎస్ఎన్టిపిసి మొత్తం 07 సెంటర్లలో అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని, పరీక్షకు వచ్చే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద (144 సెక్షన్) 163 బి ఎన్ ఎస్ సెక్షన్ అమలులో ఉంటుదని, పరీక్ష కేంద్రం పరిసర ప్రాంతాలలో సభలు, ఊరేగింపులు, ర్యాలీలు లాంటివి నిర్వహించ కూడదని, అనవసరంగా గుంపులు గుంపులుగా ఎవ్వరూ కూడా పరీక్ష కేంద్రం పరిసరాలలో తిరగటానికి అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రం పరిసర ప్రాంతాల్లో ఎలాంటి జిరాక్స్ షాపులు తెరిచి ఉంచరాదని షాపు యజమానులకు సూచించారు.అభ్యర్థులకు సూచనలు:-పరీక్ష రోజున అభ్యర్థులు ఉదయం 8:30 గంటల నుండి ఉదయం సెషన్‌కు మధ్యాహ్నం 1:30 నుండి మధ్యాహ్నం సెషన్‌కు పరీక్షా కేంద్రంలోకి ప్రవేశించడానికి అనుమతించబడతారని, పరీక్ష మొదలు సమయం తర్వాత ఒక నిమిషం ఆలస్యంగా వచ్చిన ఎవ్వరిని లోపలికి అనుమతించడం లేదని.ఎగ్జామ్ కు వచ్చిన అభ్యర్థులు హాల్ టికెట్ నందున్ననియమనిబంధనాలు తప్పకుండాపాటించాలన్నారు.అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఒక కలర్ ఫోటో, ఒరిజినల్ ఆధార్ కార్డు/ డ్రైవింగ్ లైసెన్స్/ఉద్యోగి గుర్తింపు కార్డ్/ఓటర్ గుర్తింపు కార్డ్ ఏదైనా ఒకటి తప్పనిసరిగా తీసుకొని రావాల్సి ఉంటుందని అన్నారు.అభ్యర్థులు తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాన్ని ముందస్తుగా చూకున్నట్లైతే, పరీక్ష రోజు పరీక్ష కేంద్రానికి సులువుగా చేరుకోవచ్చు. ఎగ్జామ్ రాయడానికి (బల్లింగ్) బ్లాక్ లేదా బ్లూ బాల్ పెన్ను మాత్రమే అనుమతిస్తారని అన్నారు. ఎగ్జామ్స్ హాల్ లోనికి మొబైల్ ఫోన్స్, స్మార్ట్ వాచ్, కాలిక్యులేటర్స్, వైట్ పేపర్స్, పెన్ డ్రైవ్స్, టాబ్లెట్స్, హియరింగ్ సొల్యూషన్స్ సంబంధించిన గాడ్జెట్స్ అనుమతించడం జరగదన్నారు.ఎగ్జామ్ పూర్తి అయిన తర్వాత ఒంటిగంట వరకు ఎవ్వరిని బయటకు పంపడం జరగదని, అభ్యర్థులు ఎగ్జామ్ రాసిన తర్వాత ప్రశ్నాపత్రం తమతో పాటు తీసుకువెళ్ళడానికి వీలుగా ఉంటుంది అన్నారు.అభ్యర్థులు ఎవరైనా మాల్ ప్రాక్టీస్, మాస్ కాపింగ్ చేసినట్లు తేలితే చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు.

లగచర్ల గిరిజనులపై అక్రమంగా పెట్టిన కేసులను వెనక్కి తీసుకోవాలి

మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) : కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల గ్రామపంచాయతీ పరిధిలో ఫార్మా కోసం జరుగుతున్న భూసేకరణలో రైతులది దాడి కాదని అది రైతు తిరుగుబాటు అని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. రేవంత్ రెడ్డి అల్లుడి స్వప్రయోజనాల కోసం అక్రమంగా గిరిజనుల భూములు లాక్కొని రేవంత్ సర్కార్ గిరిజనులపై కక్షపూరితంగా కేసులు పెట్టి వారిని చిత్రహింసలు పెడుతున్నారని మండిపడ్డారు. అల్లుడి స్వప్రయోజనాల కోసం అమాయకపు గిరిజనుల భూములను లాక్కొని అల్లుడికి కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. భూములు ఇవన్నీ రైతులపై వైశాచికంగా దాడులు చేపట్టడంతో పాటు అక్రమ కేసులు పెట్టి చిత్రహింసలకు గురి చేస్తున్నారని ఫైరయ్యారు. అక్రమ కేసులు పెట్టిన రైతులను వెంటనే విడుదల చేసి వారిపై పెట్టిన కేసులు కొట్టేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల కల్వకుర్తి నియోజకవర్గం నుండి దాదాపుగా 2000 మంది గిరిజనులతో కొడంగల్ చౌరస్తాలో రాస్తారోకో చేపడ తామని డిమాండ్ చేశారు. భూములు కోల్పోతున్న గిరిజనులకు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కొడంగల్ గిరిజన ప్రజలు నిన్ను నమ్మి గద్దెనెక్కిస్తే ఇవాళ వాళ్లపై కక్షపూరితంగా భూములు లాక్కొని జెళ్ళపాలు చేస్తున్నారా అని మండిపడ్డారు. నిన్ను గద్దెనెక్కించిన ప్రజలే త్వరలో గద్దె దించే పరిస్థితి వస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో, మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్, లోకేష్ నాయక్, ఛత్రు నాయక్, కన్న నాయక్, మాజీ ఉపసర్పంచ్లు శారద పాండు, రమణ, మాజీ వార్డు సభ్యులు శ్రీను ,సోమల, భీమన్, అంజి నాయక్, జగన్, నాయకులు బిచ్య నాయక్, రాములు నాయక్, పాండు నాయక్, కోట్య నాయక్, రమేష్ నాయక్, రవి నాయక్, గణేష్ నాయక్, భీమ్లా, ధర్మ, రాజశేఖర్, రాజు, శ్రీను, శ్రీకాంత్, తిరుపతి, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేత

కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్ట వెంకటయ్య గౌడ్

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) : వెల్దండ మండల కేంద్రానికి చెందిన వారణాసి ముత్యాలమ్మ అనారోగ్యంతో బాధ పడుతూ మరణించడం జరిగింది .ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ వారణాసి రామస్వామి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో, కొయ్యల పుల్లయ్య ,ఎండి రషీద్, గుద్దటి కిష్టాలు, కొండిగాడి శ్రీను, ఆనంద్, రంగరాతి వెంకటయ్య ,వారణాసి రాములు, హనుమంతు, బొక్కల గణేష్, శ్రీశైలం, శివ తది తరులు పాల్గొన్నారు.

వరి ధాన్యాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి): శ్రీశైలం లో దర్శనం ముగించుకుని హైదరాబాద్ కు తిరుగు ప్రయాణంలో వెల్దండ పరిధిలోని జాతీయ రహదారిపై ఉన్న రైస్ మిల్లులో వరి ధాన్యాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దళారుల నుండి మోసపోకుండానే ప్రభుత్వం వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరను కల్పిస్తుంది అన్నారు. ఎలాంటి ఆవక తవకాలు జరిగిన మిల్లర్ల పై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

కంఫర్ట్ పాఠశాలలో నిర్వహించిన ఉచిత దంత వైద్య శిబిరానికి విశేషస్పందన'

అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ : కమాన్ పూర్ మండల కేంద్రంలోని కంఫర్ట్ గ్రామర్ స్కూల్ ఆ వరణలో గోదావరిఖనికి చెందిన దంత వైద్యశాల శ్రీకాంత్ డెంటల్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం. 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో కమాన్ పూర్ పరిసర ప్రాంత ప్రజలు వచ్చి దంత పరీక్షలు చేయించుకోవడం జరిగింది. తల్లిదండ్రులు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేయడం జరిగింది. వైద్య బృందం సునీల్, మొహన్, వెంకటేష్ డా? రేణుక, డా? సిరి చందన, డా?ప్రహర్ష, సంధ్యలు పిల్లలకు, తల్లి దండ్రులకు పరీక్షలు చేసి సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అర్నకొండ వినయ్ కుమార్, సౌమ్య, ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

రేణుక ఎల్లమ్మ ఆలయంలో చోరి..!

అమ్మవారి పుస్తెలు అపహరణ

కమాన్ పూర్, నవంబర్ 16: కమాన్ పూర్ మండల కేంద్రంలోని పిల్లిపల్లెలో గల గౌడ కులస్తుల ఆరాధ్యదైవమైన రేణుక ఎల్లమ్మ ఆలయంలో శుక్రవారం రాత్రి 131 గుర్తు తెలియని వ్యక్తులు చోరికి పాల్పడ్డారు. ఆలయంలోని అమ్మవారి విగ్రహం మెడలోని సుమారు రూ. 20 వేల విలువ చేసి పుస్తెలు అపహరణకు గురైంది. రేణుక ఎల్లమ్మ ఆలయంలో రాత్రి వేళ శబ్దాలు రావడంతో సమీపంలోని ఓ గృహవాసులు నిద్రనుండి మేల్కోని లయ పూజారికి ఫోన్ ద్వారా ఆలయంలో శబ్దాలు వస్తున్నాయని సమాచారం అందించారు. దీంతో పలువురు గౌడ కుల పెద్దలు ఎల్లమ్మ ఆలయం వద్దకు చేరుకున్నారు. ఆలయంలో మనుషి అలజడి ఉండడంతో ఎవరు అని ప్రశ్నించారు. అప్పటికి అక్కడే ఉన్నటువంటి చోరుడు ఆలయంలోని కరెంట్ ఫీజు తీసేసి చీకట్లో తప్పించుకున్నాడు. అతని వెంట గౌడ కుల పెద్దలు వెంబడించిన అతను వారి నుండి తప్పించుకుని పరారైనాడు. ఆనంతరం ఆలయంలోకి వచ్చి కరెంట్ ఫీజు వేసి పరిశీలించగా అమ్మవారి మెడలోని పుస్తెలు అపహరణ జరిగినట్లు గుర్తించారు. వెంటనే 100 నంబర్ కు డయల్ చేసి విషయం తెలియజేశారు. సంఘటన స్థలానికి కమాన్పూర్ ఎస్ఐఐ కొట్టె ప్రసాద్ పోలీసు సిబ్బందితో చేరుకుని ఆలయాన్ని, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ క్రమంలో వారికి ఒక వ్యక్తికి సంబంధించిన సెల్ఫోన్తో పాటు ఆధార్కార్డు లభించినట్లు తెలిసింది. ఇవి చోరుడికి సంబంధించినవా.. మరోక్కరివా అని పోలీసులు పరిశీలిస్తున్నట్లు తెలిసింది. వనివారం ఉదయం గౌడ కుల పెద్దలు కమానప్పూర్ పోలీసుస్టేషన్లో పిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు సంఘటన స్థలంలో పంచనామా నిర్వహించి రేణుక ఎల్లమ్మ ఆలయంలో చోరి ఘటన పై సమగ్ర విచారణ చేస్తున్నారు.

కేసీఆర్ కి వివాహ ఆహ్వాన పత్రిక అందజేత

ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) : ఈనెల 27వ తేదీన హైదరాబాదులోని విఎంఆర్ కన్వెన్షన్ లో జరగనున్న డాక్టర్ ఉప్పల అనిల్ వివాహ మహోత్సవానికి రావలసిందిగా మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ ను ఎర్రవెల్లి లోని ఆయన వ్యవసాయ క్షేత్రంలో మర్యాదపూర్వకంగా కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది.

ఎమ్మెల్యే సహకారంతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్రుంగి ఆనంద్ కుమార్

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) : కల్వకుర్తి మున్సిపాలిటీలోని 20వ వార్డులో కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో మంజూరైనా సీసీ రోడ్ పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పనులు నాణ్యతగా ఉండాలని నాణ్యత గల సిమెంటు ఇసుక చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీమ్ముల శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్ చిన్న, నాయకులు చిత్తరి శ్రీను, సంతు యాదవ్, కరణ్, సైదులు యాదవ్, శివ, పడకంటి వెంకటేష్, దున్న సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) : కల్వకుర్తి మండలంలోని వివిధ అభివృద్ధి కార్యక్రమలలో ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పట్టణంలోని పిఎసిఎస్ కార్యాలయంలో సింగల్ విండో చైర్మన్ జనార్దన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సహకార సంఘం వారోత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వాలను చేసి వారోత్సవాలను ప్రారంభించి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో రైతు వారోత్సవాలను జరుపుకోవాలి అని ఆయన అన్నారు. అనంతరం రఘుపతి పేట గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తూ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరను కల్పిస్తుందన్నారు దళారులను నమ్మి బయట అమ్మి మోసపోవద్దు అన్నారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో జాతీయ పాత్రికేయ దినోత్సవం సందర్భంగా కేకు కటింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, సింగల్ విండో చైర్మన్ జనార్దన్ రెడ్డి,సింగల్ విండో డైరెక్టర్లు,అధికారులు, రైతులు, పాల్గొన్నారు.

మారుతి కొత్త మాడల్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ యెడ్మ సత్యం

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) : కల్వకుర్తి పట్టణం మారుతి షోరూంనందు కొత్త మోడల్ న్యూ డాజిలింగ్ డిజైర్ ను మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా కారును టెస్ట్ డ్రైవ్ చేసి ఫీచర్లను పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, మంచి ఫీచర్లతో నూతన కారు తయారు చేయడం అద్భుతం అన్నారు.ఈ కార్యక్రమంలో మారుతి సుజుకి మేనేజర్ రాజశేఖర్ గౌడ్, టీమ్ లీడర్ సైదన్న,సేల్స్ ఎగ్జిక్యూట్స్ నవీన్,మధు,సాయి,వాసు,హరీష్ లు పాల్గొన్నారు.

ఫోన్ టాంపరింగ్ కేసులో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) : కల్వకుర్తి బి ఆర్ ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పై ఫోన్ ట్యాంపరింగ్ కేసు నమోదు చేసి విచారణ కు రావాలని ఆదేశించిన ఏసీపి అధికారులు ,అనంతరం విచారణలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ని దాదాపు రెండు గంటల కు పైగా విచారి%శీ%చడం జరిగింది.అని ఆయన ఇచ్చిన సమాధానలను పోలీసులు రికార్డు చేసుకోవడం జరిగింది వారు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పానని వారు ఎప్పుడు విచారణకు పిలిచిన వెళ్లడానికి సిద్ధంగా ఉన్నానని ఆయన అన్నారు.

నేడు కమాన్ పూర్ లో ప్రజా వంచన నిరసన ప్రదర్శనను విజయవంతం చేయండి..!

అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ : ఆరు గ్యారెంటీలతో పాటు 420 హామీలతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న హామీలు అమలు చేయకపోవడాన్ని నిరశిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా వంచన నిరసన ప్రదర్శన ఆదివారం కమాన్పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఉదయం 9 గంటలకు నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్ తెలియజేశారు. ఈ ప్రజా వంచన నిరసన ప్రదర్శన కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే, మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలయజేశారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుండి బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

అగ్నిధారా న్యూస్. మందమర్రి. నవంబర్ 16.: చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు, 47 చెక్కులు 16 లక్షల 15 వేల రూ. ల,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన మందమర్రి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ ,ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోతుకు సుదర్శన్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుల్లూరు లక్ష్మణ్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు నెరువట్ల శ్రీనివాస్, కడారి జీవన్ కుమార్, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు ఎండి ఆఫీస్, మంకు రమేష్, బూడిద శంకర్, మహంత్, అర్జున్ బుర్ర ఆంజనేయులు గౌడ్, రాయ భారపు ,కిరణ్, నిజాం నరేష్, శ్రీనివాస్ మహేష్ వెంకటేష్ చేతుల మీదుగా..వివేక్ వెంకటస్వామి నివాసం మంచిర్యాల లో పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో బూత్ ఇన్చార్జీలు, నాయకులు,అధిక సంఖ్యలో పాల్గొనీ చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామికి, ధన్యవాదాలు తెలియజేశారు.

జర్నలిస్టులకు సన్మానం

అగ్నిధారన్యూస్, కరీంనగర్బీ: గన్నేరువరం మండల కేంద్రంలో జాతీయ పత్రిక దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం బ్రిడ్జి జేసి చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని జర్నలిస్టులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంపతి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ... సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా జర్నలిస్టులు అందించే సేవలు గొప్పవి అని కొనియాడారు. ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉండి పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించి వారికి ప్రభుత్వం అండగా ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడు గుడాల శ్రీనివాస్, సభ్యులు ఓరుగంటి సంపత్, వోడ్నాల తిరుపతి, పాశం ఎల్లయ్య ,పులి సంతోష్ గౌడ్ , భీమనాతిని వెంకటేశం,జాలి నరేష్ రెడ్డి , నేరెళ్ళ నరేష్ గౌడ్ ,బొల్లి వెంకటేశం, పైడిపల్లి శ్రీనివాస్ గౌడ్ , ముడికే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఆటల పోటీలు

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.

అగ్నిధారన్యూస్,పెద్దపల్లి, నవంబర్ -16:- సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని పరేడ్ గ్రౌండ్ నందు నవంబర్ 19న దివ్యాంగుల ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి గల దివ్యాంగులు పాల్గొనాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అందులకు పరుగు పందెం ,షార్ట్ పుట్ , చెస్ పోటీలు, శారీరక వికలాంగులకు మూడు చక్రాల సైకిల్ తో పరుగు పందెం ,షాట్ పుట్, క్యారం బోర్డ్, మానసిక వికలాంగులకు, బదిరులకు పరుగు పందెం ,షాట్ పుట్, క్యారం బోర్డ్ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు.10 నుంచి 17 సంవత్సరాలలోపు వయసు గల దివ్యాంగులకు ఒక కేటగిరీలో, 18 నుంచి 54 సంవత్సరాలకు వయసు గల దివ్యాంగులకు మరో క్యాటగిరిలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల దివ్యాంగులు నవంబర్ 19న ఉదయం 8 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం పరేడ్ గ్రౌండ్ నందు హాజరు కావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రియంకానున్న బెంజ్ కార్లు

జనవరి 1 నుంచి 3 శాతం వరకు పెరగనున్న ధరలు

న్యూఢిల్లీ, నవంబర్ 15: జర్మనీకి చెందిన లగ్జరీ కార్ల తయారీ సంస్థ మెర్సిడెజ్-బెంజ్ మరోసారి కార్ల ధరలను పెంచబోతున్నట్లు ప్రకటించింది.జనవరి 1 నుంచి అమలులోకి వచ్చేలా అన్ని రకాల కార్ల ధరలను 3 శాతం వరకు పెంచుతున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఉత్పత్తి వ్యయం అధికమవడం, ద్రవ్యోల్బణం ఒత్తిడి, నిర్వహణ ఖర్చులు అధికమవడం వల్లనే కార్ల ధరలను పెంచాల్సి వస్తున్నదని పేర్కొం ది.

ప్రతిభ కనపరిచిన వారికి సన్మానం

లఅగ్నిధారన్యూస్. (మందమర్రి) నవంబర్ 16.: జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో.. ముఖ్యఅతిథిగా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ హాజరయ్యారు.ఇటీవల సెప్టెంబర్ నెలలో, ఒడిశాలోని సంబల్ పూర్ లో జరిగిన కోల్ఇండియా బాడీ బిల్డింగ్,వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్,లో మందమర్రి కి చెందిన వెంకటేశ్వర్లు (ఏరియా వర్క్ షాప్ ఎలక్ట్రికల్ ఫోర్ మెన్), గోల్డ్ మెడల్ సాధించారు,భాగ్యశ్రీ (జూనియర్ అసిస్టెంట్) కాసిపేట-2 బ్రోంజ్ మెడల్, మనోహర్ (జనరల్ మజ్దూర్,కాసి పేట-1) బ్రాంజ్ మెడల్, సాధించారు. అదేవిధంగా ఆర్.జీ-1 మరియు ఆర్జీ-2 లో కంపెనీ లెవెల్ బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ లో, మందమర్రి ,బెల్లంపల్లి టీంలు విజేతలుగా నిలిచారు.అదేవిధంగా కొత్తగూడెంలో జరిగిన కంపెనీ లెవెల్ కల్చరల్ ప్రోగ్రాంలో మందమర్రి కి చెందిన ఆర్కెస్ట్రా టీం విజేతగా నిలిచి, కోలిండియా కి సెలెక్ట్ కావడం జరిగింది. వీరందరిని జనరల్ మేనేజర్ జి.దేవేందర్ శాలువా కప్పి,ఘ నంగా సన్మానించారు.ఇదే ఒరవ డితో మును ,ముందు మంచి విజయాలు సాధించాలని, వారు అన్నారు. ఏఐటియుసి మం దమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర, సత్యనారాయ ణ,పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాం సుందర్, క్రీడల కార్యదర్శి కార్తీ క్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివ, జన రల్ కెపెట్టన్ శాఖ శ్రీనివాస్ పాల్గొన్నారు.

విజ్ఞాన సందర్శనలతో విద్యార్థులకు మేలు

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.

అగ్నిధారన్యూస్,పెద్దపల్లి, నవంబర్ -16:- విజ్ఞాన సందర్శనలు విద్యార్థులకు మేలు చేస్తాయని, కొత్త అంశాలను ఆలోచించడం నేర్చుకోవడం పట్ల పిల్లల ఆసక్తి పెరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి విజ్ఞాన సందర్శనకు వెళ్లిన పిల్లలతో ముచ్చటించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష టీ- హబ్, టీ వర్క్స్ లను సందర్శించిన పిల్లలతో వారి అనుభవాలను, నేర్చుకున్న నూతన విషయాలను అడిగి తెలుసుకున్నారు. విజ్ఞాన సందర్శన తమలో నూతన ఆవిష్కరణలు చేయాలని కోరికను పెంచిందని విద్యార్థులు తెలియజేశారు. విద్యార్థులను జిల్లా కలెక్టర్ అభినందిస్తూ భవిష్యత్తులోనూ మరిన్ని విజ్ఞాన సందర్శనలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, వీటిని పూర్తిస్థాయిలో ఉపయోగించుకుం టూ పరిజ్ఞానాన్ని విద్యార్థులు పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయులు కే.సురేంద్ర ప్రసాద్, టీచర్లు లక్ష్మణ్ ,మంజుల రవి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు

అదనపు కలెక్టర్ డి.వేణు.

అగ్నిధారన్యూస్,మంథని, నవంబర్ -16:మండలంలో కొనుగోలు కేంద్రాలలో తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు ఆదేశించారు.

శనివారం అదనపు కలెక్టర్ డి.వేణు మంథని వ్యవసాయ మార్కెట్ యార్డు, మంథని మండలం ఏక్లాస్ పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. ధాన్యం తేమ శాతం రెగ్యులర్ గా చెక్ చేయాలని, 17 శాతం తేమ రాగానే వెంటనే కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు.

కొనుగోలు చేసిన వడ్ల వివరాలను వెంటనే ఓపిఎంఎస్ లో నమోదు చేస్తూ రైతులకు త్వరగా ధాన్యం డబ్బుల చెల్లింపులు జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. మద్దతు ధర పై నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలులేదని అదనపు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాల దృష్ట్యా పంట నష్టపోకుండా అవసరమైన టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

-పెద్దపల్లి అదనపు కలెక్టర్ డి.వేణు

మంథని : మండలంలో కొనుగోలు కేంద్రాలలో తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు ఆదేశించారు. శనివారం అదనపు కలెక్టర్ డి.వేణు మంథని వ్యవసాయ మార్కెట్ యార్డు, మంథని మండలం ఏక్లాస్ పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. ధాన్యం తేమ శాతం రెగ్యులర్ గా చెక్ చేయాలని, 17 శాతం తేమ రాగానే వెంటనే కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. కొనుగోలు చేసిన వడ్ల వివరాలను వెంటనే ఓపిఎంఎస్ లో నమోదు చేస్తూ రైతులకు త్వరగా ధాన్యం డబ్బుల చెల్లింపులు జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. మద్దతు ధర పై నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలులేదని అదనపు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాల దృష్ట్యా పంట నష్టపోకుండా అవసరమైన టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ కారు తనిఖీ చేసిన పోలీసులు

ముంబై : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారం నిమిత్తం అక్కడకు వెళ్లిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చేదు అనుభవం ఎదురయ్యింది. చంద్రపూర్ నియోజకవర్గం గుగూస్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు వెళ్తున్న సందర్భంలో మహారాష్ట్ర పోలీసులు రేవంత్ రెడ్డి ప్రయాణిస్తున్న వాహనాన్ని నిలిపి తనిఖీ చేశారు. మహారాష్ట్రలో ప్రస్తుతం ఎన్నికల వేడి తారస్థాయికి చేరింది. ఈ నేపథ్యంలో ప్రతి పార్టీ కార్యకలాపాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్న పోలీసులు.. సీఎం రేవంత్ రెడ్డి వాహనాన్ని తనిఖీ చేయడం హాట్ టాపిక్ గా మారిందమహారాష్ట్రలో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్ధతుగా ఎన్నికల సభలో పాల్గొనేందుకు శనివారం ఉదయం హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో నాగ్ పూర్ కు చేరుకున్నారు సీఎం రేవంత్ రెడ్డి. అక్కడి నుంచి చంద్ర పూర్ లోని గుగూస్ లో ఏర్పాటు చేసిన సభకు రోడ్డు మార్గంగా వెళ్తున్న సమయంలో సీఎం రేవంత్ రెడ్డిని ఆపి పోలీసులు తనిఖీలు చేశారు. పోలీసులు తనిఖీ జరుగుతున్నంత సేపు సీఎం రేవంత్ రెడ్డి వాహనం లోనే కూర్చున్నారు. పోలీసులకు పూర్తిగా సహకరించారు సీఎం. ఎన్నికల సమయంలో వాహన తనిఖీలు సహజమే అయినా.. సీఎం స్థాయి వ్యక్తులను ఆపి తనిఖీ చేయడం అరుదుగా జరుగుతుంది.అనంతరం చంద్రాపూర్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన సభలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. మహారాష్ట్రలో సీఎం రేవంత్ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఎన్నికల ప్రచారానికి మరో మూడు రోజులే మిగిలి ఉంది. ఎన్నికల ప్రచార గడువు ఈ నెల 18 సాయంత్రంతో ముగియనుండగా.. 20న పోలింగ్ జరగనుంది. ఎన్నికల ప్రచార ఘట్టం తుది అంకానికి చేరడంతో అగ్రనేతలంతా మహారాష్ట్ర ప్రచారంలో బిజీగా ఉన్నారు. ఎన్నికల సంఘం అధికారులు సైతం ఎక్కడికక్కడ తనిఖీ చేస్తున్నారు.

మీకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది

హైదరాబాద్ : లగచర్ల దాడి ఘటనతో సంబంధం లేని వాళ్లను జైలుకు పంపించారని, వాళ్లపై పోలీసులు కావాలని కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారంటూ కేటీఆర్ ఆరోపించారు. దాడి కేసులో అరెస్ట్ అయ్యి సంగారెడ్డి జైల్లో రిమాండ్ ఖైదులుగా ఉన్న వారిని కేటీఆర్, ఇతర సీనిరయ్ బీఆర్ఎస్ నాయకులు ములాఖత్ ద్వారా కలిశారు. అనంతరం మీడియా సమావేశం ఏర్పాటు చేసిన కేటీఆర్.. తమ నాయకుడు కేసీఆర్ ఆదేశాలతోనే జైల్లో ఉన్న వారిని కలిసేందుకు వచ్చినట్లు తెలిపారు. అక్కడి వారి బాధలు వింటే బాధగా ఉందని, వారంతా నిర్దోషులంటూ వ్యాఖ్యానించారు.ఫార్మా కంపెనీలు అంటే కాలుష్యం అని ఒకప్పుడు అన్న రేవంత్ రెడ్డి.. ఇప్పుడెందుకు ఫార్మా సంస్థలకు మద్ధతిస్తున్నారంటూ ప్రశ్నించారు. లగచర్లలో లక్షలు విలువ చేసే భూములను తీసుకుని.. కొద్దికొప్పా ఇస్తామంటే ఎవరు ఒప్పుకుంటారని అన్నారు. కష్టపడి సాధించుకున్న తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఇలా భూములు కొల్లగొడుతోందంటూ ఆరోపించారు. మార్కెట్లో ఈ భూముల ధరలు రూ.60 లక్షల నుంచి రూ.70 లక్షల వరకు ఉన్నాయన్న మాజీ మంత్రి కేటీఆర్.. ప్రభుత్వం మాత్రం రూ.10 లక్షలు ఇస్తామంటే ఎలా అని అడిగారు.ప్రస్తుతం జైలులో రిమాండ్ లో ఉన్న వాళ్లంతా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలే అని ఒప్పుకున్న కేటీఆర్.. వాళ్లను అక్రమంగా కేసులో ఇరికించారని ఆరోపించారు. దాడి సమయంలో ఎక్కువగా కాంగ్రెస్ నాయకులే ఉన్నారని, వారిని తప్పించి.. బీఆర్ఎస్ కార్యకర్తల్ని నిందితులుగా చేర్చారని అన్నారు. దాడి తర్వాత పోలీసులు 60, 70 మందిని అరెస్టు చేశారని.. వారు ఎక్కువ మంది కాంగ్రెస్ నేతలే ఉన్నారన్న కేటీఆర్.. దాడితో సంబంధం లేని అమాయక బీఆర్ఎస్ పార్టీ వాళ్లను గుర్తించి కేసులు బనాయించారని తెలిపారు.పోలీసుల అదుపులోకి తీసుకున్న 21 మందిలో అంతా పేదవాళ్లే అన్న కేటీఆర్.. వాళ్లను పోలీసులు చిత్రహింసలు పెట్టారని, మెజిస్ట్రేట్ ముందు చెప్తే మళ్లీ కొడతామంటూ అమానవయంగా వ్యవహరించారంటూ పోలీసులపై ఆరోపణలు చేశారు. నిందితుల్లో ఒకరు ప్రభుత్వ ఉద్యోగి ఉన్నారని, ఆయన కులగణన కోసం ఆ ఊరు వెళితే.. దాడుల్లో పాల్గొన్నాడంటూ కేసు బనాయించారని, మరొక వ్యక్తి వనపర్తిలో చదువుకుంటూ.. గొడవ విషయం తెలిసి ఇంటికి వస్తే అతనిపైనా కేసులు నమోదు చేశారంటూ ఆరోపించారు. వారెవరూ భయపడవద్దని సూచించిన కేటీఆర్.. జైల్లో ఉన్నవారికి బీఆర్ఎస్ అండగా నిలుస్తుందని భరోసా కల్పించారు. వారి కోసం అవసరమైతే.. సుప్రీం కోర్టు వరకు వెళతామని అన్నారు.పదవులు శాశ్వతం కాదని, ఈ రోజు కాంగ్రెస్ వాళ్లు అధికారంలో ఉంటే.. రేపు తాము అధికారంలోకి వస్తామని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కావాలంటే మమ్మల్ని జైల్లో పెట్టుకో.. మేము అధికారంలోకి వచ్చాక నిన్నేం చేయాలో అది చేస్తాం అంటూ సీఎం ను ఉద్దేశించి అన్నారు.

ప్రేమించకపోతే ఎయిడ్స్ ఇంజక్షన్ ఇస్తా

హైదరాబాద్ : ప్రేమించకపోతే ఎయిడ్స్ ఇంజెక్షన్ ఇస్తా.. మీ అమ్మ నాన్నను చంపేస్తానంటూ ఓ యువకుడు యువతిని లైంగిక వేధింపులకు గురిచేశాడు. ఈ ఘటన హైదరాబాద్ లో చోటు చేసుకుంది. హైదరాబాద్ హయత్ నగర్ లో చెరుకుపల్లి విజయ్ అనే వ్యక్తికి ఇన్ స్టాగ్రామ్ లో ఓ అమ్మాయి పరిచయమైంది.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com